తెలుగు మెఱుగులు
గ్రంథకర్త వేటూరి ప్రభాకరశాస్త్రి
తెలుగుదనము, తెలుగు సంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము తెలుగు తేటదనము, తెలుగు కవితాపారమ్యము శాస్త్రిగారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది వెలరు 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు

Morning Edition

ఆంధ్రపత్రిక

317518

శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంచమ ముద్రణము వెల రూ 4-0-0
(స్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
సంస్కృత మూలము శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది ఖద్దరు బైండు
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబుచెట్టి వీధి — పి టి మద్రాసు

The Andhra Patrika, Madras. } Regd. No M. 1118 Vol 36 No. 158 FRIDAY 9th SEPTEMBER 1949 వెల ఒకఅణా } Founder: K.NageswaraRao

కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం: కమిషన్ ప్రతిపాదనకు భారతప్రభుత్వ తిరస్కృతి

నిమిట్జ్ పంచాయితీని పాకిస్థాన్ కోరగా సమితి ఉప సంఘం స్వీయ ప్రతిపాదనగా సూచించింది

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: అనుకుంటున్నట్లుగానే జరిగింది. భారతప్రభుత్వం కాశ్మీర్ కమిషన్ చేసిన మధ్యవర్తిత్వ ప్రతిపాదనను తిరస్కరించింది. కాశ్మీర్ విషయంలో తాము ఇదివరలో అవలంబించిన, ఇకముందు అవలంబించదలచిన వైఖరిని విశదీకరిస్తూ భారతప్రభుత్వం ట్రూమన్ అట్లీల విజ్ఞప్తులకు ప్రత్యుత్తరాలు నేడు అందజేసింది.

కాశ్మీర్‌పై దాడిచేయడం భారతదేశ భాగంపై దాడిచేయడమేననీ, పాకిస్థాన్ జరిపిన ఈ దురాక్రమణకు ప్రతిక్రియ చేయవలసిందనీ చెప్పి ఇండియా ఐక్యరాజ్యసమితికి ప్రారంభంలో ఫిర్యాదు చేసింది.

కాని పాకిస్థాన్ అప్పుడు ఇండియా ఆరోపణకు ప్రత్యుత్తరం ఇస్తూ, తన సైన్యాలు కాశ్మీర్‌లో అసలు లేనేలేవనీ, కాశ్మీరులో జరుగుతున్న సంఘర్షణ స్థానిక తిరుగుబాటుమాత్రమేననీ సమాధానం ఇచ్చింది. కాని దరిమిలాను సంగతి సందర్భాలు దర్యాప్తు చేయగా. పాకిస్థాన్ అబద్ధం బైటపడ్డది తనసైన్యాలు కాశ్మీర్‌లో ప్రవేశించి నట్లు చాక్షుససాక్ష్యం కనిపించిన తర్వాత పాకిస్థాన్‌కుకూడా ఆ విషయం ఒప్పుకోక తప్పింది కాదు దురాక్రమణ దారును

(3 వ పేజీ చూడుడు)

ఇరోడులో కమ్యూనిస్టుల కిరాతకచర్య

రైల్వే కార్మికుల కార్యదర్శికి కత్తిపోటు: ఇల్లుదోపిడి

తిరుచునాపల్లి, సెప్టెంబరు 8 ఈరోడులో దక్షిణభారత రైల్వే కార్మికుల సంఘ కార్యదర్శి రామదురైని నిన్న రాత్రి కమ్యూనిస్టులు కత్తితోపొడిచారని తెలిసింది పై సంఘాధ్యక్షుని ఇంటి మీదకూడా దాడిజరిగిందని తెలుస్తున్నది దక్షిణభారత రైల్వే కార్మికుల కార్యదర్శి రామచంద్రన్‌గారికి పంపబడింది.

రామదురైపై పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది దక్షిణ భారత రైల్వే కార్మికుల సంఘం రైల్వే కార్మికుల ప్రతినిధి సంస్థ దీనికి కమ్యూనిస్టుల ఆధ్వర్యాన నడుస్తూన్న లేబరు యూనియన్‌కి పోటీఉన్నది ఈరోడు తిరుచునాపల్లికి 90 మైళ్ళ దూరంలో ఉన్న రైల్వేకూడలి

నెహ్రూకు నెలకు వచ్చే జీతం 50 కి తక్కువే!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 భారత ప్రధాన మంత్రి పండిత నెహ్రూకు నెలకు చేతికివచ్చేజీతం 50 రూపాయల లోపేనని తెలుస్తున్నది

1947 మొదలుకొని 1948 వరకు నడిచిన ఆర్థిక సంవత్సరం లో పండిత నెహ్రూ పూర్వం జీతాల పద్ధతిని సంవత్సరానికి 61 వేల రూపాయల జీతం తీసుకున్నారు ఈ సమయంలో ఆయనకు 60,417 ల 13 అణాలు ఆదాయపు పన్నుకట్టారు అయితే ఈ పన్ను విధించడానికి ఆయనకు సంక్రమించిన ఆస్తిపల్ల వచ్చే ఆదాయము, ప్రపంచవిఖ్యాతి గడించిన ఆయన గ్రంథాలవల్ల వచ్చే ఆదాయముకూడా కలిపి లెక్కకట్టారు

ఒకప్పుడు పండిత నెహ్రూ కార్యదర్శి ఆయనకు జీతం తీసుకోక పోవడమే మంచిదని సలహా ఇచ్చాడట అయితే పండిత నెహ్రూ ఆ సలహా అంగీకరించలేదు

పండిత నెహ్రూ ఇప్పుడు జీతం తీసుకోకపోతే, ఇది ఒక సంప్రదాయంగా ఏర్పడి, ముందు ముందు ప్రజాస్వామ్య సంప్రదాయాల్లో బయలుదేరే సామాన్య సంసారులైన ప్రధాన మంత్రులకు బాధాకరంగా ఏర్పడవచ్చుననే దృష్టితో పండిత నెహ్రూ జీతం తీసుకుంటూన్నట్లు భావిస్తున్నారు

నెహ్రూ కు అట్లీ లేఖ పైవాదోపవాదాలు

బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలలో తీవ్ర మనస్తాపం

లండన్, సెప్టెంబరు 8 కాశ్మీర్ సమస్యను గూర్చి అట్లీ వ్రాసిన ఉత్తరానికి పండిట్ నెహ్రూ జబాబు ఇంకా ఇచ్చటకు రాలేదని అభిజ్ఞవర్గాల ద్వారా తనకు తెలియవచ్చినట్లు పి. టి. ఐ. లండన్ విలేఖరి వ్రాస్తున్నాడు.

భారత ప్రధానికి, బ్రిటిషు ప్రధానికి ఈవిషయంలో స్నేహపూర్వకంగా జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు బహిరంగమై తీవ్రమైన వాదోపవాదాలకు గురియైనందుకు ఇచ్చటి ప్రభుత్వవర్గాలవారి మనస్సుకు చాలాబాధ కలిగించిందనిగూడా పై వర్గాలవారే అంటున్నట్లు ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

అందులోను ఇప్పుడు పండిట్ నెహ్రూకు, అట్లీ వ్రాసిన ఉత్తరాన్ని, ఆయన వీధో ఇందులో పూసుకువస్తున్నట్లు విమర్శించడం బ్రిటిష్ ప్రభుత్వం మనస్సుకు చాలాబాధ కల్గించి దట.

కామన్‌వెల్త్‌లోని ఒకదేశానికి ఇంకో దేశం ఒక ముఖ్య విషయంలో పూరికే మంచిమాట చెప్పడం అంతతప్పుమించినదేమి కాదని ఈ వర్గాలవారు అంటున్నారు

ఆసియా రాజ్యాలలో పరిస్థితులు అల్లకల్లోలంగా వున్నాయి కాబట్టి, భరతఖండంలో శాంతిభద్రతలు సురక్షితంగా కాపాడవలసిన అవసరం వున్నదని, అందుకోసం కాశ్మీర్ విషయంలో సామరస్యంగా సమాధానం కుదుర్చుకోవలసి వుంటుందని మాత్రమే అట్లీ తన ఉత్తరంలో పండిట్ నెహ్రూకు సూచించివున్నట్లు ఈ వర్గాలవారు వెల్లడిస్తున్నారు ప్రస్తుతం కాశ్మీర్‌లో యుద్ధవిరామ సంధి అమలు జరగడానికి అవరోధంగావున్న అభ్యంతరాలను తొలగించిన పక్షంలో ఈ తగాదా త్వరగా పరిష్కారమైపోతుంది దీన్ని మనస్సులో వుంచుకొనే కాశ్మీర్ కమిషన్‌చేసిన నూతన ప్రతిపాదనలను ఆమోదించవలసిందిగా అట్లీ నెహ్రూ పండితుణ్ణి కోరడం జరిగిందని వారు అంటున్నారు.

అట్లీ ఈ విధంగా స్వయంగా విజ్ఞప్తి చేస్తున్నాడని అమెరికాకు తెలిసినవెంటనే వారు ఆయన ఈవిజ్ఞప్తిని సంపూర్ణంగా హర్షించారు ఏమైనా కాశ్మీర్ విషయంలో కలుగజేసుకుండామనే ఉద్దేశంతో బ్రిటన్‌కు ఇంతవరకూ లేదు కాని ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్టంభనాన్ని తొలగించడానికి కాయకష్టుల కృషిచేస్తుంది ఈ సమస్యవిషయంలో ఇండియా పాకిస్థాన్ మధ్య కొన్ని అభిప్రాయభేదాలు బలిసాయి ఈ రెండు కామన్ వెల్త్‌దేశాలు భద్రతా సంఘంలో కొన్నిమంది కామన్ వెల్త్ రాజ్యాలకు సభ్యత్వంవుంది ఈ సమస్య తిరిగి అక్కడికిపోతే వీరు అటో, ఇటో పక్షపాతం వహించినట్లు ఇతరులు ఆక్షేపిస్తారు అంతేకాక దీన్ని రాజకీయ ప్రయోజనాలకోసం వినియోగించుకుంటారు అందువల్ల ఈ విషయం రచ్చకెక్కకుండా పరిష్కారం కావాలనే బ్రిటన్ వాంఛిస్తున్నది అని ఈ అభిజ్ఞవర్గాలవారు కాశ్మీర్ విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న విధానాన్ని స్పష్టంచేస్తున్నారు

ఈ మధ్య విషయంలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనే విషయాన్ని గూర్చి అధికారికవర్గాలవారు నోరు మెదపడంలేదు కాని ప్రపంచపరిస్థితులను బట్టి,

(-తర పేజీ చూడుడు)

సత్వరమే ఆంధ్ర రాష్ట్రనిర్మాణం:

జాబితాలో పేరు నవోదు: ప్రకాశంగారి సవరణ నోటీసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 ఆంధ్ర రాష్ట్రనిర్మాణం జరగటానికి వీలుగా నూతన రాజ్యాంగపు మొదటిషెడ్యూలును సవరించి, అందులో చెప్పబడిన రాష్ట్రాల పట్టికలో ఆంధ్రరాష్ట్రాన్ని కూడా చేర్చవలెనని ప్రకాశంపంతులుగారు నాలుగు సవరణలు రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించటానికి నోటీసు ఇచ్చారని లాబీవర్గాలద్వారా తెలుస్తున్నది. వివాదగ్రస్త ప్రాంతాల విషయాలన్నిటినీ— మద్రాసు సమస్యతో సహా పరిష్కరించి తక్షణం చెన్న రాష్ట్రంలో ఉన్న ఆంధ్ర ప్రాంతంతో రాష్ట్రాన్ని ఏర్పరచటానికి ఈ సవరణలు ఉద్దేశించినట్లు తెలుస్తున్నది ఈ సవరణలవల్ల చెన్న రాజధానినుంచి ఆంధ్ర రాష్ట్రాన్ని విడగొట్టే విషయానికి చాలామటుకు సమాధానం కుదరగలదని భావించబడుతున్నది ఎంతో కాలంనుంచీ తలపట్ల సమస్యగా ఉన్న మద్రాసు విషయమై ఈ సవరణలు ఒక పరిష్కార మార్గాన్ని ప్రతిపాదించనున్నవని తెలుస్తున్నది.

ఈ సవరణలను రాజ్యాంగపరిషత్ కాంగ్రెస్ పార్టీ త్వరలో చర్చించి దేనిని పరిషత్తుకి ప్రతిపాదించాలో నిర్ణయిస్తుంది (యు ప్రె)

కాంటన్, అమోయ్ నగరాలపైకి చైనా కమ్యూనిస్టుల ద్విముఖ విజృంభణ

అమోయ్ కి 20 మైళ్ళలో కిచేరిక

హాంకాంగ్, సెప్టెంబర్ 8 కాంటన్ మీదకు ఒకవైపున, దక్షిణచైనా రేవుపట్టణం అమోయ్ వైపుకు ఇంకోవైపున నేడు కమ్యూనిస్టు సైన్యాలు కొత్త విజృంభణాన్ని ప్రారంభించాయి.

ప్రస్తుతం అమోయ్‌ముఖంగా పురోగమిస్తున్న సైన్యాలు అప్పుడే ఈ నగరానికి 20 మైళ్ల దూరంలోకి వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి

యాంగ్సీ యుద్ధంలో కమ్యూనిస్టుల చేతుల్లో పూర్తిగా పరాజితుడైన చేమన లిస్టు జనరల్ టాంగ్ ఎన్ పో అమోయ్ నగరరక్షణ భారాన్ని వహిస్తున్నాడు

పోతే కాంటన్ ముఖంగా పోతున్న కమ్యూనిస్టు గెరిల్లాలు ఆ నగరానికి ఈశాన్యంగా 100 మైళ్ల దూరంలోవున్న ఒక నగరాన్ని తాకినట్లు తెలుస్తున్నది చెదురుదళాలు కొన్ని 70, 80 మైళ్ళ లోపుకు వచ్చినట్లు చైనా అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు

క్వాంటంగ్ రాష్ట్రంలో తూర్పుగా పోతున్న కాంటన్ - స్వాటో రహదారి మీదుగా కమ్యూనిస్టుల క్రమసైన్యాలు వచ్చి గెరిల్లాలతో కలిసే సావకాశం లేకుండా చేయడానికి జాతీయ సైన్యాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి ఈ ప్రాంతానికి అదనపుబలాలుగా గూడా పోతున్నవి

దక్షిణ హ్యూనాన్ సరిహద్దులో కాంటన్ హాంకో రైలుమార్గం మీద వున్న పైపీటు పట్టణాన్ని పట్టుకోవాలని ముందుకుపస్తున్న కమ్యూనిస్టు సైన్యాలను తాము వెనక్కు నెట్టినామని జాతీయవారులు అంటున్నారు

కాంటన్‌మీద దక్షిణచైనామీద సర్వతోముఖమైన దండయాత్రకు కమ్యూనిస్టు సేనానులు ఇంకా సన్నద్ధం కాలేదని వీరు అంటున్నారు

తనికెళ్లగ్రామంపై కమ్యూనిస్టుల దాడి

మిలిటరీకి పాలు సప్లయి చేసేవానిని కాల్చిచంపుట

ఖమ్మంమెట్టు, సెప్టెంబరు 8 ఇక్కడికి 6 మైళ్లలోగల తనికెళ్ళగ్రామంపై సాయుధ కమ్యూనిస్టులు 6 వ తేదీరాత్రి దాడిచేసిరి పైరాలోని సైనికశిబిరానికి పాలు సప్లయిచేసే కిలారిహుస్సేన్‌ను గ్రామ పోలీసేరలలోకి తీసుకుపోయి కాల్చిచంపిరి చీకటి, వర్షంవల్ల దోషులెవరో తెలియలేదు స్థానిక పోలీసువారు దర్యాప్తుచేస్తున్నారు

త్వరలో నైహైద్రాబాద్ రైలుమార్గాలు భారతరైల్వేలలో విలీనం

సంస్థానవాణిజ్యమండలిసభలో కే. సంతానంగారిప్రసంగం

హైద్రాబాద్, సెప్టెంబరు 7 భారత ప్రభుత్వ రైల్వేశాఖ స్టేట్‌మంత్రి కె. సంతానంగారు నేటి సాయంకాలం మహబూబ్‌కళాశాలలో హైద్రాబాద్ వాణిజ్యమండలిలో ప్రసంగిస్తూ, నిజాం సంస్థాన రైల్వే త్వరలో భారత రైల్వేలో అంతర్భాగం కాగలదనే విశ్వాసం వెలిబుచ్చారు ప్రస్తుతానికి అది స్వతంత్రమైనదేనని, దీనికి భారత రైల్వేలోని కొంతమంది సమర్థులైన ఆఫీసర్లు పంపబడినారని ఆయన అన్నారు

వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ధరక నాయక్ కె సంతానంగారికి స్వాగతంలో ఒక నివేదిక సమర్పించారు అనంతరం ఎం లక్ష్మీనరసు ప్రసంగించారు

సంతానంగారు నివేదికకు సమాధానమిస్తూ, తాము యిక్కడి వ్యాపారవర్గాన్ని కలుసుకొనే అవకాశం లభించినందుకు సంతోషించుచున్నానన్నారు ఎందుచేతనంటే రైల్వేలకు ఆధారములైన రెంటిలోను ఒకటి వ్యాపారవర్గము రెండవది గూడువతరగతి ప్రయాణీకులుఅనిఅన్నారు దేశవిభజన కాలంలో తూర్పు ఇండియా రైల్వేలో ఏర్పడిన దుస్థితివంటిదే నిజాం సంస్థాన రైల్వేలోకూడ ఏర్పడిందనీ, అయితే అది వెంటనే తొలగిపోయిందనీ అన్నారు వ్యాపారవర్గంవారు తమకున్న యిబ్బందులేమిటో నిర్భయంగా చెప్పటం నేర్చుకోవలెననీ, ఒకరిపట్ల ఒకరు గౌరవంగా ప్రవర్తించటంకూడ ఉండవలెనని అన్నారు ఈ పద్ధతులవల్ల నే ప్రజాసత్తాక అలవాట్లను వృద్ధిపొందించుకోవటానికి వీలున్నదన్నారు

వర్తకులుగూడ్సుషెడ్డులనునిలవకొల్లగ ఉపయోగించుకొంటున్నారని తెలియవచ్చిందనీ, వర్తకులు గూడ్సుషెడ్డులనుండి తమ సరకులను సకాలంలో తీసుకువెళ్లుతున్నట్లు కనుపించటంలేదనీ, రైల్వేలు తమ స్వంత ఆస్తికాదని వర్తకులు గ్రహించకపోవటం శోచనీయమనీ, అన్నారు డెమరజి, వార్ఫేజీ చార్జీలు అధికంగా ఉన్నాయని చెప్పేదాన్నిగురించి ప్రస్తావించి గూడ్సుషెడ్డులనుండి సరుకులు తీసుకొని వెళ్ళటానికి 48 గంటలు వ్యవధి యివ్వబడిందనీ, అది దాటినతర్వాత విజయవాడ, హైద్రాబాద్, కాచిగూడా, మొదలైన పెద్దపెద్ద స్టేషన్లలో రోజుకు

(2 వ పేజీ చూడుడు)

అట్లీ, ట్రూమన్ లేఖలకు భారత ప్రభుత్వ జవాబు

లాయ్‌హెండర్సన్, సర్ ఆర్చిబాల్డ్‌నైగారలకు అందజేశారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 కాశ్మీర్ విషయమై అట్లీ, ట్రూమన్‌లు చేసిన ప్రతిపాదనలకు ప్రధాని పండిత నెహ్రూ ఇచ్చిన సమాధానాలు ఈవేళ ఢిల్లీలో అమెరికన్ రాయబారి హెండర్సన్‌కూ, బ్రిటిష్ హైకమిషనర్ నైకీ అందజేయబడినవి సంధి ఒడంబడిక విషయమై పరిష్కర్త నియామకానికి అంగీకరించమంటూ మధ్యవర్తి సంఘం చేసిన సూచనకు భారతప్రభుత్వపు జవాబుకూడా ఆ దేశాల ప్రతినిధులకు ఇవ్వబడినది

పరిష్కర్త నిర్ణయానికి అంగీకరించమని మధ్యవర్తి సంఘం చేసిన సూచనను భారత ప్రభుత్వం నిరాకరించటానికి ఈ కింది అంశాలు కారణమని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు

1 పరిష్కర్త పరిష్కరించవలసిన అంశాలే ఇంతవరకూ ఘూనా అని నిర్ణయం కాలేదు ఏ అంశాలను పరిష్కరించవలసినదీ పరిష్కర్తే నిర్ణయించటం చాలా వింతవిషయం

2 అజాద్ కాశ్మీర్ సైన్యాన్ని రద్దుచేసే విషయంలో తాను లోగడ చేసిన వాగ్దానాలనూ, వెల్లడించిన అభిప్రాయాలనూ ఇండియా మరిచిపోయి, ఆ విషయాన్ని పరిష్కర్తకే వదిలి వేయటానికి అంగీకరించాలని మధ్యవర్తి సంఘం కోరినట్లు తెలుస్తున్నది. కాశ్మీర్లో జనవాక్యం జరపాలంటే ముందు అజాద్ కాశ్మీర్ సేనలు రద్దు కావటం అవసరమని మధ్యవర్తిసంఘం అంగీకరించే ఉన్నది కనుక దీనినమలుజరపటానికి తగినచర్యలు తీసుకొనటమే చేయవలసినదని ఇండియా భావిస్తున్నది పాకిస్థాన్ ఎటుకతోనే తానుచేసిన సూచనను పాకిస్థాన్ మూలంగా ఇప్పుడు మధ్యవర్తిసంఘం అమలుజరపలేకపోతున్నంతమాత్రాన ఇండియా తన వైఖరిని మార్చుకోవలసిన అవసరంలేదు

అయితే మధ్యవర్తిసంఘ సూచనను ఇండియా తోసివేయటంవల్ల అసలు సమస్యలో ఏమీ మార్పురాలేదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు పరిష్కర్తను నియమించేదేశం తాత్కాలికపుఏర్పాటుయిన సంధి ఒడంబడికను జరపటానికి ఆడ్డుపడుతున్న విషయాలను పరిష్కరించటానికేకాని, అసలు సమస్యను పరిష్కరించటానికి కాదని చెప్పబడుతున్నది

మధ్యవర్తిసంఘ ప్రతిపాదనను తోసివేస్తూ ఇండియా తానిచ్చిన జవాబులో కాశ్మీర్ విధ్వంసకాండకు పాకిస్థాన్ ఇచ్చినమద్దత్తును ఎత్తిచూపించినది. మధ్యవర్తిసంఘం పాకిస్థాన్ పాత్రను తన నివేదికలోనే అంగీకరించి ఉన్నది

ఈ ప్రతిపాదనను అంగీకరించమని ట్రూమన్ ఇండియాకు సూచించటానికి ముఖ్యకారణం, ఇండియా పరిసరదేశాల్లో ఉన్న పరిస్థితులపట్టి, కాశ్మీర్ తగాదా వీలైనంత త్వరలో పరిష్కారం కావాలని అతడు పొందుకున్న ఆందోళనేనని తెలియజేసినట్లు తెలుస్తున్నది శాంతిభద్రతలు ఈయన పడుతున్న ఆందోళన ఇండియాకుకూడా ఉన్నది మధ్యవర్తిసంఘ సూచనను తాను నిరాకరించటానికిగల కారణాలు ఇండియా వెల్లడించటంవల్ల విదేశాల్లో అపోహలు తొలగిపోగలవని భావించబడినది

పాకిస్థాన్ సమాధానం

కరాచీ, సెప్టెంబరు 8 కాశ్మీర్ కమిషన్ కొత్త ప్రతిపాదనను పాకిస్థాన్ ప్రభుత్వం తన సమాధానాన్ని నేడు పంపినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది ట్రూమన్, అట్లీ లేఖలకు ప్రధాని లియాకత్ అలీఖాన్‌గారు జవాబు వ్రాశారు

(యు ప్రె)

కొరియా స్థితి

అంతర్యుద్ధ చిహ్నాలు:

సమితి కమిషన్ నివేదిక

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 8 కొరియాలో సర్వమున్నూ అంతర్యుద్ధముఖంగా పర్యవసించనున్న ఉపద్రవచిహ్నాలు కనపడుతున్నాయని, ఈ పరిస్థితి ఇట్లా విషమరూపం పొందడానికి రష్యా, బ్రిటన్లే కారణమని అచ్చటి ప్రజలు భావిస్తున్నారని ఐక్యరాజ్యసమితి తాలూకు కొరియన్ కమిషన్ తన నివేదికలో వెల్లడిచేసింది

యుద్ధానికిముందు ఈ దేశం జపానుక్రిందవుండేది అనంతరం దాన్ని ఉత్తర, దక్షిణ కొరియాలుగా భాగించి రష్యా, అమెరికాలు అధికారాలు చెలాయించాయి వీటికి 38 వ సమాంతర రేఖ సరిహద్దుగా వుండేది కొంతకాలానికి ఈ రెండు ప్రాంతాల్లో వున్న రష్యన్ సైన్యాలు, అమెరికన్ సైన్యాలు వైతొలగగా, ఉత్తర కొరియాలో "ప్రొలెటేరియన్ డెమాక్రసీ" దక్షిణకొరియాలో రిపబ్లికన్ ప్రభుత్వమూ ఏర్పడ్డాయి, ఇప్పుడు ఈ రెండు ప్రాంతాలలోను పెద్దఎత్తున సైనిక సన్నాహాలు జరుగుతున్నాయి ఇవి సైనికసంఘర్షణకుకూడా దారితీసేటట్టుగావుంది అదే సంభవిస్తే, ఘోరమైన అంతర్యుద్ధం సంప్రాప్తమైనట్లే నని కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది

ఉత్తర దక్షిణ కొరియా విషయమై ప్రస్తావిస్తూ, దక్షిణ కొరియాలో ప్రభుత్వం తన అనుచరులలో బలిసిన విభేదాలను తొలగించడానికి ప్రయత్నించనే ప్రయత్నించడం లేదని, ఉత్తర కొరియాలో రష్యన్ చేతిలో కీలుబొమ్మగా ఆడే ప్రభుత్వం ఒకటి దాపురించి ప్రజాభిప్రాయాన్ని మంటగలిపివేస్తున్నదని ఈ కమిషన్ తన నివేదికలో స్పష్టంచేసింది

ఏది ఎట్లావున్నా, ఈ రెండు ప్రాంతాలలోవున్న ప్రజలు మాత్రం ప్రస్తుతం తమదేశానికి పట్టిన ఈ గతికి అమెరికా రష్యాలే కారణమని భావిస్తున్నారు

గంటల పంచాంగం

విరోధి సం॥ భాద్రపద బ॥ విదియ 1949 సం॥ సెప్టెంబరు 9 శుక్రవారం
శు॥ విదియ రా 8 6 ఉ॥ భా సా 6_34 వర్జ్యం లేదు
బ॥ తదియ సెప్టెం॥ 10 శనివారం
శు॥ తదియ రా 10_42 రేవతి రా 9 40 వర్జ్యం ప 8_7 ల 9 56 క

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ భాద్రపద బ॥ విదియ శుక్రవారం

కాశ్మీర్ ప్రతిష్టంభన

ఏదో ఒక విధముగా కాశ్మీరులో యుద్ధవిరమణను సాధింపవలెనను ఆత్రముతో సమితి మధ్యవర్తి సంఘము గత సంవత్సరము ఆగస్టు 13 వ తేదీన తయారుచేసిన అస్పష్ట, సందిగ్ధ ప్రతిపాదనలే అవహార ఒడంబడిక విషయమున భారత-పాకిస్థాన్ ప్రభుత్వములకు సమాధానము సాధించుటకు దాదాపు అయిదారుమాసములుగ జరుగుచున్న ప్రయత్నములు విఫలమగుటకు కారణమని మొన్న సమితి మధ్యవర్తి సంఘము వెల్లడి చేసిన అధికారపత్రములు స్పష్టము చేయుచున్నవి తమ "యుద్ధ విరమణ ప్రతిపాదనలు" అసలు సమస్యా పరిష్కారమునకు ప్రతిబంధకము కాగలవని కాశ్మీరు కమిషను ఆ సందర్భమున గుర్తించియుండకపోయినను, అనంతరము, ఆ ప్రతిపాదనల నాధారముగ చేసుకొని పాకిస్తాన్ ప్రభుత్వము అవహార ఒడంబడిక విషయమై అవలంబించిన వైఖరినిబట్టి గ్రహించియుండును కాశ్మీరు సమస్య విషయములో ప్రస్తుత మేర్పడిన ప్రతిష్టంభనమునకు పూర్తి బాధ్యతను వహించి, తత్ ప్రతిష్టంభనా పరిష్కారమునకు వీలుగ వెనుకటి పొరబాటును సవరించుకొని, సరియైన మార్గమును అనుసరించుటకు మారుగ సమితి మధ్యవర్తి సంఘము భారత, పాకిస్తాన్ ప్రభుత్వముల నిందించుచున్నది ఇట్టి ప్రకటనలు సమితి ఉపసంఘ అసమర్థతను కప్పియుంచలేవు

"ఆజాద్ కాశ్మీరు" సేనల నిరస్త్రముచేసి, విచ్ఛిన్నము చేయుటను గురించి భారతప్రభుత్వ మీనాడు క్రొత్తగ నేమియు సూచించియుండలేదు 1948 ఆగస్టు 13 తీర్మానమునందలి వివిధ విషయములపై విశదీకరణను కోరుచు భారత ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఉత్తర భాగము నందలి పర్వత ప్రాంతముల పరిపాలన, "ఆజాద్ కాశ్మీరు" సేనల నిరస్త్రము చేయుటనుగురించి భారత ప్రభుత్వ అభిప్రాయమును కాశ్మీరు కమిషన్‌కు స్పష్టముచేసియుండెను కమిషను అధ్యక్షుడు పండిట్ నెహ్రూ వివరణ సబబుగ కమిషన్ అభిప్రాయములకు అనుగుణముగ నున్నదని అంగీకరించియుండెను కాని పాకిస్తాన్ ప్రభుత్వము మొదటినుండియు ఈ రెండు విషయములపై కమిషను అభిప్రాయములకు పూర్తిగ విరుద్ధముగనున్న నిర్వచనములను ప్రకటించుచు వచ్చెను కాశ్మీరు కమిషను మొదటనే అట్టి నిర్వచనము అపసవ్యముగ నున్నదని స్పష్టము చేసియుండిన ప్రస్తుత ప్రతిష్టంభన మేర్పడి యుండెడిదిగాదు

స్వయంకృతమైన ప్రస్తుత విపత్కర స్థితినుండి గౌరవప్రదముగ బయటపడుటకు మార్గము గోచరించక కాశ్మీరు కమిషను బ్రిటన్, అమెరికా ప్రభుత్వములకు, భద్రతామండలికి విజ్ఞప్తి చేసెను ఏదో ఒక విధముగ కాశ్మీరు విషయమును తమ ప్రతిభ, కృషిఫలితముగ పరిష్కారమైనదని చాటుకొనుటే కమిషను ఉద్దేశ్యమైనట్లు అధ్యక్షుడు రౌండ్ టేబిల్ సమావేశమును రద్దుచేయుచు భారత, పాకిస్తాన్ ప్రభుత్వములకు పంపిన లేఖలు అసందిగ్ధముగ ప్రకటించుచున్నవి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, బ్రిటిష్ ప్రధానమంత్రి అట్లీ అసలు సమస్యను అవగాహన చేసుకొని అందుకు తగిన పరిష్కార మార్గమును సూచించుటకు బదులు, పాకిస్తాన్ రష్యా ప్రాబల్యమునకు లోబడి పోవునేమో ననుభయముతో, అట్టి ప్రమాదమును నివారించి, సమితి మధ్యవర్తి సంఘ గౌరవమును కాపాడు ఆత్రముతో భారత, పాకిస్తాన్ ప్రధాన మంత్రులకు 'నిరర్థక'మగు విజ్ఞాపనలను చేసిరి భారతప్రభుత్వము మొదటి నుండియు సమితితో సహకరించుచు కాశ్మీరు సమస్యా పరిష్కారమునకు భద్రతామండలి సహకారమును అర్థించియుండెను భద్రతామండలి మధ్యవర్తిగ వ్యవహరించి, తప్పెవరిదో నిర్ణయించుటకు బదులు భారతప్రభుత్వ ఫిర్యాదును విస్తృతముచేసి, పాకిస్తాన్ దురాక్రమణను "శాపనబద్ధము" చేసెను భద్రతామండలి, కాశ్మీరు కమిషను ఈ విధానము ననుసరించి నంతకాలము ఈ ప్రతిష్టంభన తొలగదు కాశ్మీరు సమస్యను ఆ సంస్థలు పరిష్కరింప జాలవు అట్లీ, ట్రూమన్‌లు ఈసత్యమును గ్రహించియుండవలసినది వారు అట్లు గ్రహింపక సమితిఉపసంఘమును, పాకిస్తాన్‌ను సమర్థింప బూనుకొనుటవలన భారతప్రభుత్వము వాటిని తిరస్కరింపవలసివచ్చెను

జర్మన్ పార్లమెంట్ ప్రథమ సమావేశం

బాన్, సెప్టెంబరు 6 వెయిమార్ రిపబ్లిక్‌ను హిట్లర్ నాశనం చేసిన అనంతరం యిప్పటికి పార్లమెంట్ ప్రప్రథమంగా రేపు సమావేశమగుచున్నది ఈ పార్లమెంట్ సమావేశంతో, జర్మనీ, ఒక స్వతంత్ర పరిపాలనాధికారం రాజ్యాంగ నూతన జీవితాన్ని ప్రారంభించగలదు

హిట్లర్ స్థానంచిన మూడవ రీచ్‌ను మిత్రమండలివారు నాశనం చేసిన అనంతరం, తొలిసారిగా జర్మనీకి ప్రభుత్వాన్ని సృష్టించ బోయేది యీ పార్లమెంటే అయితే యింకా మిత్రమండలి హైకమిషనర్ సర్వాధికారానికి లోబడే యీ ప్రభుత్వం పనిచేయాలి

భద్రతామండలిలో రష్యాచే నేపాల్‌దరఖాస్తు తీసివేత

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 7 రష్యా ఈవారం భద్రతామండలిలో తనవీటో అధికారమును 31వ పర్యాయము ప్రయోగిస్తూ, ఐక్యరాజ్యసమితి సభ్యత్వమునకై నేపాల్ పెట్టుకున్న దరఖాస్తును తిరిగి త్రోసివేసింది నేపాల్‌దరఖాస్తు ఇంతకు ముందు సభ్యత్వసంఘంచేత ఆమోదించబడింది తక్కినదేశాల దరఖాస్తులకు ఇంగ్లండు అమెరికాలు అడ్డుపెట్టకపోయినటయితే, నేపాల్ దరఖాస్తును బలపరచడానికి తమకు అభ్యంతరం ఉండదని యూక్రైన్ ప్రతినిధి డిమిట్రీ మాన్యుయిల్స్కీ చర్చారంభంలో చెప్పెను

సమితికి గ్రీసుఫిర్యాదు

లేక్ సక్సెస్, సెప్టెంబరు 7 ఒకగ్రీకు ఓడ గ్రీకు సముద్ర ప్రాంతంలో సంచరిస్తుండగా ఆల్బేనియా కోస్తానుండి దానిమీద శతఘ్నులు కాల్పబడినవని గ్రీసు ఈ నేల ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసెను

మలయాలో కమ్యూనిస్టు విజృంభణ

అచటిబ్రిటిష్ సేనలన్నియు ఆయత్తపరచబడుచున్నవి

సింగపూరు, సెప్టెంబరు 7 కమ్యూనిస్టు దౌర్జన్యములను మరొకపర్యాయము ఏకధాటిగా ఎదుర్కొనే నిమిత్తమై మలయాలోని బ్రిటిష్ సేనలన్నియు ఆయత్తపరచబడుచున్నవని దూరప్రాచ్యములోని మెట్టపటాలముల సర్వసేనానియగు జనరలు సర్ జాన్ హార్డింగుగారు నేడుప్రకటించిరి సైనికులకు విరివిగా హెచ్చుమందికి సెలవు నిచ్చుటలేదు కొందరు సైనికులకు ట్రెయినింగు శిక్షణలు నిలిపివేయబడెను సైనిక శిక్షణ పూర్తియగుచు చివరిదశలోఉన్నవారు ఆయాట్రెయినింగు డిపోలనుండి యుద్ధకార్యములకై పంపివేయబడుచున్నారు మలయాలోని పోర్వేరు సైనికదళముల నన్నింటినీ పరిశీలించుటకై జనరలు హార్డింగుగారు వేవేగంగా పర్యటన ఇటీవల చేసిరి అన్నితరగతుల సేనానులను సర్వ సంసిద్ధముగా నుండవలెననియు బలవత్తమమైన ప్రతిఘటన చేయవలెననియు జనరలు హార్డింగు హెచ్చరించెను మలయా రాజ్యంలోని పోలీసుదళమును సైన్యమును అంతా చేరి, ఒకలక్షతు వరకు వుండును పోలీసుదళము 80,854 వరకు కలదు సైనికదళము 15 వేలు మొదలు 20 వేల వరకు కలదు ఆడవులలో తిరిగెడి మురాలలో 8 వేల మొదలు 5 వేలమంది దోపిడిగాండ్లు కలరని అధికారులు అంచనా వేసిరి ఈ దోపిడీ ముఠాలకు ఆహార పదార్థములను ద్రవ్యమును, సైనిక దళముల గమనమును గూర్చిన సంజాయిషీలను ఎప్పుడు చేసెడివారు బయట చాలామంది వేలకొలదిగా కలరు వీరు తమంతట తాముగాని, చంపుతారనే భయంచేతగాని యీ భోగట్టాలను సామగ్రి ద్రవ్యమును వారికి అందజేస్తూ ఉంటారు

కరెన్ స్థావరంపై బర్మా ప్రభుత్వవిమానాలదాడి

విద్రోహులకు తీవ్రనష్టాలు సంభవించినవట

రంగూన్, సెప్టెంబర్ 7 బర్మా ప్రభుత్వం విమానములు ఏడు, మధ్యబర్మాలో కరెన్ స్థావరమైన టాంగూపై తీవ్రముగా దాడిచేసినవని విమానదాడికి గురియైన యీ స్థావరము రంగూన్ మండలే నగరములకు మధ్యనున్నది కరెన్ ప్రధాన కార్యాలయముపైన, మందుగుండు సామాను గిడ్డంగిపైనా బెబ్బతీసినవట కరెన్ విద్రోహులలో చాలామంది గాయపడి మరణించుట సంభవించినట్లు తెలియుచున్నది

సెప్టెంబర్ 26 న ఢిల్లీకి పటేల్ ప్రయాణం

బొంబాయి, సెప్టెంబరు 8 సర్దార్‌వల్లభాయ్ పటేలు సెప్టెంబర్ 26 న ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళవలెనని సంకల్పించుకొన్నట్లు, రఫీ అహమ్మద్ కిద్వాయ్ వెల్లడించారు ఢిల్లీలో మాచినప్పటికంటే సర్దార్ ఆరోగ్యం యిప్పుడు చాలా భాగున్నదని అన్నారు

చాంగ్‌కైషేక్ ప్రభుత్వానికి సైనికసహాయం చేయరాదు

సెనేటులో టామ్‌కోనలీ విమర్శ

వాషింగ్టను, సెప్టెం 7 జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ 1880 లక్షలడాలర్ల బంగారంతో సహా ఫోర్మోజాకు "పారారీ" అయినాడని నేడు సెనేటులో టెక్సాలు ప్రతినిధి అయిన టామ్‌కోనలీ (డెమాక్రాటు) కమ్యూనిస్టేతర చైనాకు సైనిక సహాయాన్ని ప్రతిఘటించుతూ ఆరోపణ చేశాడు చాంగ్‌కైషేక్ తన ప్రజలను విడనాడి ఫార్మోజాకు వెళ్ళాడనీ, జాతీయ ప్రభుత్వ సొత్తును వెంటబెట్టుకొని పరారీ అయినాడనీ, చాంగ్‌కైషేక్ ఇప్పుడు జాతీయ ప్రభుత్వానికి నాయకుడు కాడనీ, కమ్యూనిస్టేతర చైనాలో బాధ్యతగల నాయకు లెవరో ఎవరికీ తెలియదనీ టామ్ కోనలీ అన్నాడు

టామ్‌కోనలీ సెనేటు విదేశవ్యవహార కమిటీకి అగ్రతుడు విదేశస్థవహారాలపై సెనేటులో ప్రధాన ప్రభుత్వ ప్రతినిధి

చైనా పరిస్థితిని గురించి దక్షిణ మర్యాదరతో సంప్రతించటానికి రక్షణ శాఖాకార్యదర్శి అయిన లూయీజాన్సన్ ప్రధాన సైనికశాఖాధిపతులను దూరప్రాచ్యానికి పంపాలని కాలిఫోర్నియా ప్రతినిధి అయిన విలియమ్ నోలాండు (రిపబ్లికను) కోరాడు అధ్యక్షుడు ట్రూమన్ అనుమతిపై చైనాకు సైనిక సహాయం చేయాలని ఈయన సవరణ ప్రతిపాదించాడు

రాజ్యాంగపరిషత్తు

అస్సాం మన్యప్రాంతాల గూర్చిన చర్చ

ఢిల్లీ సెప్టెంబరు 7 అస్సాంలోని మన్యప్రాంతముల పరిపాలనా విధానమునకు సంబంధించిన 6 వ షెడ్యూలులోనిమిగిలిన పేరులగూర్చిన చర్చ నేడు రాజ్యాంగ పరిషత్తులో ప్రారంభింపబడెను ఈ మన్యప్రాంతములలోనే నివసించు కొందరు జనులు ఆ మన్యజాతులవారిలో చేరినటువంటి వారు కాకు అట్టివారు అస్సాం రాష్ట్ర శాసనసభలోనికి సభ్యులుగా ఎన్నుకోబడు నిమిత్తమై ఎన్నికలు జరుగవలెను గనుక వారికి ప్రత్యేక నియోజకవర్గములను ఆ మన్యప్రాంతములలో నిర్ణయించవలసి యున్నది అందుకొరకై ఒక క్రొత్త పేరాను చేర్చవలసినదని రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులగు డా॥ బి ఆర్ అంబేద్కర్ గారు వివరించుచు ఆ క్రొత్త పేరాను ప్రతిపాదించిరి అది సభలో ఆమోదింపబడెను

సభవారు యీక్రింది పేరాలను ఆమోదించిరి

16 ఏ పేరా మన్యప్రాంతం లోని ఏదైన జిల్లా కౌన్సిలును గాని, రీజియనల్ కౌన్సిలును గాని 14 పేరాలో నమోదు రించి, నియమింపబడు కమిటీ సలహాను సరించి గవర్నరు రద్దు చేయవచ్చును అట్టిజిల్లా కవున్సిలును తిరిగి ఏర్పాటు చేయుటకై క్రొత్త ఎన్నికలు జరుగవలసినదిగా గవర్నరు ఉత్తరువు చేయవచ్చును అస్సాంరాష్ట్ర శాసనసభ యొక్క అనుమతినిపొంది అట్టి జిల్లాకౌన్సిలు అధికార ప్రాంతముపై గవర్నరే అధికారమును వహించవచ్చును లేదా అట్టి ప్రాంతమును పై జెప్పిన పేరాప్రకారము ఏర్పరచబడు కమిటీ అధికారము క్రిందగాని లేక యితర అధికారవర్గము యొక్క అధికారముక్రింద నైనను ఉంచవచ్చును కొత్తఎన్నికలు జిల్లాకౌన్సిలుకు జరుపబడువరకు మాత్రమే అట్టి అధికారము. గవర్నరు వహించవలెను

అయితే అధికారమును గవర్నరు వహించుటకు పూర్వం ఆ జిల్లా కౌన్సిలు వారు తమ అభిప్రాయమును అస్సాం శాసన సభకు నివేదించుకొనే అవకాశము కొంగవలెను

18 పేరా—ఒకజిల్లాకౌన్సిలు ఏర్పడినపరకు ఆజిల్లాకౌన్సిలుప్రాంతముపై గవర్నరుఅధికారమునువహించవలెను "గవర్నరు తనవిచక్షణనుసరించి" అధికారము వహించవలెను అను వాక్యంలో "గవర్నరు తన విచక్షణ ననుసరించి" అను మాటలను విడిచి పెట్టవలెనను సవరణను డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిరి ఆ సవరణ ఆమోదింపబడెను

మొత్తముమీద 4 పేరాలను కొలది సవరణలతో 20 నిమిషములలో పరిషత్తు ఆమోదించెను

19 పేరాలోని జాబితాలోని రెండవ భాగమందు చెప్పబడిన ప్రాంతములకు ఇండియా ప్రభుత్వ ప్రెసిడెంటుయొక్క అనుమతికిలోబడి, గవర్నరు ఈ షెడ్యూలులోని నిబంధనలను వర్తింపజేయవచ్చును అట్టి జాబితాలోనుండి ఏ మన్యప్రాంతమునైనను మినహాయించవచ్చును "ఇండియా ప్రభుత్వపు ఏజెంటుగా గవర్నరుగా తన విచక్షణానుసారం అధికారం వహించవలెను అనే సవరణను డా॥ అంబేద్కరు గారు ప్రతిపాదించిరి డా॥ అంబేద్కరు గారి సవరణ ఆమోదింప బడెను

అస్సాంలో ఏవి మన్యప్రాంతములుగ పరిగణింప బడుచున్నదో 19 వ పేరాలోని 1 వ జాబితా యందును 2 వ జాబితాయందును పేర్కొన బడెను.

పండిత కుంజ్రూగారు మూడు సవరణలను ప్రతిపాదించిరి పైపేరాలోని జాబితాలో గల ప్రాంతములను రెండు భాగములుగ విభజించుటకు బదులుగా మూడు భాగములుగా విభజించవలెనని పండిత కుంజ్రూగారి సవరణయైయున్నది కొన్ని ప్రాంతాలలోని ప్రజలు కొంచెం ఎక్కువ సంస్కారవికాసం గలవారు అట్టి ప్రాంతాలు అసంపూర్తిగ మినహాయింపబడిన ప్రాంతములుగా నుండవలెననియు ఇట్టి ప్రాంతాలను మరొక జాబితాలో చేర్చవలెననియు వాదించిరి అస్సాంరాష్ట్ర శాసనసభ చట్టంగాని ఇండియా పార్లమెంటు చట్టంగాని 1 (ఏ) భాగంలో చెప్పబడిన మినహాయింపబడిన ప్రాంతములకు అన్యథా గవర్నరు ఉత్తర్వుచేసినదే తప్ప విధిగా వర్తించవలెను అనే మరొక సవరణను కూడా పండిట్ కుంజ్రూగారు ప్రతిపాదించిరి

లండన్ సెప్టెం 8 అమెరికన్ రసాయన శాస్త్రజ్ఞుడు మొక్క జొన్న నుంచి బట్టలను తయారు చేశాడు ఈ వస్త్రాలను కేవలం మొక్క జొన్న నుంచి దారములతో గాని, లేక పత్తి, నీలుగు నూలుతో కలిపి గాని, తయారు చేయవచ్చునట

'ప్రేమతో సేవానిరతితో శరణాగతుల నుద్ధరింపుడు'

తర్జీదునొందుచున్న సాంఘిక సేవకులకు ప్రధాని ఉద్బోధము

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7, 'సేవానిరతిని అలవరచుకొనుడు శరణాగతులను ఉద్ధరించు కార్యకలాపములను మానవకారుణ్యభావముతో ప్రేమతో, అను రాగముతో నిర్వర్తింపుడు అని భారత ప్రధానామాత్యుడు పండిత నెహ్రూగారు సాంఘిక సేవాశిక్షణము పొందుచున్న విద్యార్థులనుద్బోధించుచు నేడు చెప్పిరి ఇండియా ప్రభుత్వ పునరుద్ధరణ శాఖవారు తయారు చేసిన స్కీమునుననుసరించి శరణాగతులకు సేవచేయుటకు 100 మంది స్త్రీలు, పురుషులను ఇచ్చట తర్జీదుచేసెదరు

కొన్ని మాసములలో, కొన్ని ఏండ్లలో సైతము యెక్కువ శౌర్యకొన వీలులేదని పండిత నెహ్రూ చెప్పుచు తోటి సోదరులకును ముఖ్యముగా హరిజన వల్లచెప్పరాని యిడుములు పడిన శరణాగతులకును సేవచేయు దృఢ సంకల్పముండవలెననిరి శరణాగతసమస్యకు బ్రహ్మాండమైన సమస్యయని చెప్పుచు దానిని నివారించుటనే పరిష్కరింపవలెనియున్నదనిరి శరణాగతుల ఉద్ధరణము శరణాగతులకు మాత్రమేగాక, దేశమంతటికి లాభదాయకమనిరి శరణాగతులను కేవలము ఆర్థికముగా మాత్రమేగాక మానసికముగాగూడ పునరుద్ధరించుటవసరమనిరి దయాపూరితమైన మీ వాక్కులచేతను, సానుభూతితో కూడిన మీ చేతలతోను దుఃఖభారమున క్రుంగిపోయిన శరణాగతుల హృదయములకు మీరు ఉపశాంతి చేకూర్చుట నిజముగా ప్రయోజనకరమైనపని శిక్షణము పూర్తియై వెళ్లునప్పుడు ఈ విషయమును మీరు జ్ఞాపకముంచుకొందురని ఆశించుచున్నాను శరణాగతులకు మనశ్శాంతి చేకూర్చుటకు ప్రభుత్వమువారికి సాంఘిక సేవకుల సహాయము అత్యవసరము అని పండిత నెహ్రూగారు చెప్పిరి

పునరుద్ధరణశాఖ స్త్రీల విభాగ కార్యదర్శి శ్రీమతి జానకి అత్తయి సభ ఉపన్యసించుచు ఈ సూర్లరు విద్యార్థులు మాడు మాసములు శిక్షణముపొంది, తరువాత శరణాగతులలో పనిచేసి, అనంతరము ప్రభుత్వమువారి పునరుద్ధరణ శాఖలో జీతముపై ఉద్యోగ లభించునని పాంఘిక విషయములలో సందేశులను మహిళయిలనేకులు విద్యార్థులకు ఉపన్యాసములాసంగుదురనిరి

అక్టోబర్ 1 నుండి తిరిగి రాత్రి విమాన టపాసర్వీసుప్రారంభం

బొంబాయి సెప్టెం 7 జూన్ 15వ తేదీ నిలిపివేయబడిన రాత్రి విమానటపా సర్వీసు, తిరిగి అక్టోబర్ 1 నుండి ప్రారంభించబడునని, భారత ప్రభుత్వ, తంతి తపాలా శాఖామంత్రి రఫీఅహమ్మద్ కిద్వాయ్‌గారు వెల్లడించేరు

నాగపూర్ కూడలి కేంద్రంగా యీ సర్వీసు, యిదివరకు మాదిరే బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరముల మధ్య నడుపబడునవని, రాత్రిపూట టపా తీసుకొని వెళ్ళే విమానాలు ప్రయాణీకులను గూడా తీసుకొనివెళ్లునని, అయితే ప్రయాణీకుల చార్జీ మామూలుకన్నా కొంచెం ఎక్కువ ఉండునని కిద్వాయిగారు పత్రికా విలేకరులతో అనిరి

యీ రాత్రి విమానటపా సర్వీసును, భారత ప్రభుత్వం ఫిబ్రవరి 1 వ ప్రారంభించి, జూన్ 15 న నిలిపివేసింది

ఇప్పుడు మళ్ళీ ఏ విమాన కంపెనీనీ యీ సర్వీసు ప్రారంభించునో చెప్పలేనని కెండర్లను పంపలసిందిగా అనేక కంపెనీలకు వర్తమానం పంపబడెనని, సదరు నిర్ణయం సెప్టెంబర్ 16 న జరుపుతుందని కిద్వాయ్ తెలియజేశారు

1952 నాటికి టెలిఫోన్‌ల విషయంలో భారతదేశం స్వయం సమృద్ధం కాగలదని అన్నారు

ప్రజలకు పంచదార లభింప చేయటానికి ప్రభుత్వ యేర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7 ప్రభుత్వం అమలుజరుపనున్న క్రొత్త కార్యక్రమంవల్ల ప్రజలకు పంచదార అందక ఇబ్బంది పడకుండా వుండటానికిగాను ప్రత్యేక యేర్పాట్లు చేస్తున్నారు

తక్కువమే, వివిధ రాష్ట్రాలకు కొద్ది పాటి ప్రాథమిక కోటాలను అందజేస్తున్నారు ఇంతవరకూ ప్రభుత్వం స్వాధీనం చేస్తున్న పంచదార గిడ్డంగులను ఈవిధంగా పంచుతున్నారు

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ఎన్నికలు

కొన్ని ఫిర్కాల ఫలితాలు

చెన్నపట్నం, సెప్టెంబరు 7 పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు ఎన్నికలసందర్భంలో 10 స్థానాల ఫలితాలు నేడు తెలియవచ్చినవి వీటిలో 6 స్వతంత్ర అభ్యర్థులకు 4 కాంగ్రెసుకు వారికి లభించినవి ఆయా అభ్యర్థుల పార్టీ వివరం, ఫిర్కాలూ ఈ దిగువ తెలుపబడినవి

మాగంటి సీతారామదాసు కాం (ఏలూరు), కొమ్మారెడ్డి సూర్యనారాయణ కాం (దెందులూరు), పెద్దిరెడ్డి సత్యనారాయణస్వ (భీమడోలు), ఇందుకూరు సత్యనారాయణరాజు కాం (కామవరపుకోట), దాసరి రామయ్యస్వ (కామవరపుకోట రిక్తా), వడ్లపట్ల కొండయ్యస్వ (ధర్మాజీగూడెం), డాక్టరు ఆచంట రామకృష్ణారావు స్వ (చింతలపూడి), సీతారామయ్యస్వ (దేవరపల్లి), పనకస వందనమహామునిరావు స్వ (గోపాలపురం), భూపతిరాజు సుబ్బరాజు కాం (తాడేపల్లిగూడెం), జకరయ్యస్వ (కొవ్వూరు)

చింతలపూడి ఫిర్కా ఓడిపోయిన కాంగ్రెసు అభ్యర్థి గద్దె విష్ణుమూర్తిగారు రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు కామవరపుకోట ఫిర్కా కాంగ్రెసు అభ్యర్థితో పోటి చేసిన శ్రీ మల్లిరెడ్డి శేషయ్యగారు జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు

నరసాపురం తాలూకా కాంగ్రెసు విజయం

నర్సాపురం, సెప్టెంబరు 8 ॥ గోదావరిజిల్లా బోర్డుకు ఈతాలూకాలో గల 7 స్థానాల ఎన్నికల ఫలితాలు నేడు వెల్లడైనవి 6 స్థానాలు కాంగ్రెసుకూ, జిన్నూరుఫిర్కా స్థానమొక్కటే పోవలిసిన అభ్యర్థికి లభించినది గెలుపొందిన అభ్యర్థుల పార్టీ వివరం, ఫిర్కాలూ దిగువ తెలుపడమైనది

చిలకలపాటి అసిరిరావు కాం (నర్సాపురం పురస్థా) మీరాసాహెబ్ కాం (నర్సాపురం సాస్థా) మేలం సోమయ్య కాం (మొగల్తుర్రు) పేగేసిన అప్పలరాజు కాం (పాలకొల్లు), పెద్ద వెంకటస్వామినాయుడు కాం (దొడ్డిపట్ల) ఆర్ సూర్యనారాయణరాజు సో (జిన్నూరు) త వెంకటనారాయణ కాం (ఆచంట)

తిరుత్తని తాలూకాలో కాంగ్రెసు విజయం

తిరుత్తని, సెప్టెంబరు 7 చిత్తూరు జిల్లాబోర్డుకు ఈ తాలూకానుండి ఎన్నుకొనబడవలసిన ఏడుగురు సభ్యులలోగాను, ఈవరకే ఆర్గురు సభ్యులు కాంగ్రెసు పక్షమున పోటీ లేకుండ ఎన్నుకొనబడియుండిరి మిగిలిన అమ్మవారిపేపం ఫిర్కాలో మాత్రము నిన్న ఎన్నిక జరిగినది పి. రామనాథరెడ్డి (కాంగ్రెసు) విజయము పొందెను

వ్యాపంజేరి ఫిర్కాలో కాంగ్రెస్ విజయం

చిత్తూరు, సెప్టెంబరు 7 ఈ జిల్లా బోర్డుకు వ్యాపంజేరి ఫిర్కానుండి కాంగ్రెసు అభ్యర్థి నారాయణస్వామి రెడ్డిగారు 312 హెచ్చు ఓట్లతో ఎన్నిక అయిరి

పుత్తూరు తాలూకాలో కాంగ్రెస్ విజయం

తిరుపతి, సెప్టెంబరు 7

చిత్తూరు జిల్లాబోర్డుకు పుత్తూరు తాలూకాలోగల 6 స్థానాలలో 5 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండ ఎన్నుకోబడిరి ఒక్క వేడమాలపేటనర్కుల్లో మాత్రం పోటీవుండి, నిన్న ఎన్నిక జరిగినది కాంగ్రెస్ అభ్యర్థి కదిరి మంగళం వెంచురెడ్డిగారు గెల్చిరి వీరితో పోటీచేసిన కమ్యూనిస్టు ఎసగ గోవిందస్వామి నాయుడు డిపాజిట్టు కొత్తం కూడ కోల్పోయెను

కాళహస్తి డివిజనులో కాంగ్రెసు విజయం

తిరుపతి, సెప్టెంబరు 8 చిత్తూరుజిల్లా బోర్డు ఎన్నికలలో కాళహస్తి డివిజన్ నుంచి కాం అభ్యర్థి, చంద్రగిరి డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థి గెల్చిరి

పరస్పరమైన ధరలకు ప్రజలకు అందజేయటానికిగాను రాష్ట్ర ప్రభుత్వాలుకూడా అనువైన బందోబస్తులు చేశారు ఇంతవరకూ ఎక్కడా యే యిబ్బందులూ కలగటం లేదు అక్టోబర్ నవంబర్ మాసాల్లో తిరిగి క్రొత్త పంచదార బజారుకు వస్తుంది

కొన్నికొన్ని ఫ్యాక్టరీలవారు చాలా దూరదూరంగా వున్న ప్రాంతాలలో తమ గిడ్డంగులను రహస్యంగా యేర్పాటు చేసుకున్నట్లు ప్రభుత్వానికి బోగట్టా తెలిసింది ఈ గిడ్డంగులన్నిటిని స్వాధీనం చేసుకుంటున్నారు అంతేకాక ఫ్యాక్టరీలవారు ఇతరప్రాంతాలకు ఎగుమతి చేస్తూ మధ్యమార్గంలోవున్న వాగనులన్నీ కూడా స్వాధీనంచేసుకుంటారు

బొంబాయికి శ్రీ ప్రకాశ్ రాక

మార్గమధ్యంలో విమానానికి అటంకం

బొంబాయి, సెప్టెంబరు 8 ॥ అస్సామ్ గవర్నరు శ్రీ ప్రకాశ్ గారికి స్వాగతసంగ సర్దార్ పటేలు కార్యదర్శి శ్రీ వి శంకర్ గారును ఇంకా చాలామంది మిత్రులును సాంటాక్రజ్ విమానాశ్రయములో సమావేశమైయుండిరి విమానము దిగగానే వీరి అభినందనలకు శ్రీ ప్రకాశ్ గారు సమాధానమిచ్చుచు 'శంకర్! అంతా సవ్యంగానే యున్నది అనెను

విమానము తప్పనిసరిగా భూమిమీదికి దిగినఉదంతము విషయమై శ్రీ ప్రకాశ్ గారు చెప్పనదానివల్ల నిన్న మధ్యాహ్నము విమానమునకు ఉపద్రవమేర్పడినట్లు తెలిసినది నిన్న మధ్యాహ్నము ఆకశ్ మేఘరహితము ఎడములేకుండెను విమానము మేఘములకు పైగా నడుచుచు మార్గముతప్పిపోయెను వైర్‌లెస్ యంత్రములు చెడిపోయెను పెట్రోలు తక్కువగానుండెను కొన్ని అంతరములవాసీలో ఒకకొండ పార్శ్వమును తప్పించుకొని విమానచోదకుడు కడు నైపుణ్యముతో దైవానుగ్రహముచే ఒక నదీతీరమ్యైపై విమానమును దించెనని శ్రీ ప్రకాశ్ గారు ఈ కష్టమువల్ల కలిగిన ప్రయాణ శ్రమ కనబరచకుండా పత్రికా ప్రతినిధులతో చెప్పెను ఈ సంఘటన సుఖాంతముగా పరిణమించినదికనుక పర్యవసు సుఖముగా జరిగినట్లు యెంచవలసిన సందర్భమిది విమానము ఉపద్రవము, లేకుండా నదీతీరమ్యైపై దిగుట అత్యద్భుతమని శ్రీ ప్రకాశ్ గారు తిరిగి చెప్పిరి విమానమునకు నష్టమేమియు కలగలేదు విమానచోదకుడు నైపుణ్యము చూపక పోయినయెడల ఒక కొండ పార్శ్వమునకు కొట్టుకొని విమానము యొక్క రెక్క విరిగిపోయి యుండెడిది విమానము భూమిమీదికి వచ్చి శబ్దము గావించినప్పుడు అది భూమినొరసి ప్రద్దలు కాపుండ విమానచోదకుడు దానిని కొంతసేపు పైకి లేపెను కాపు ఒక్కటియొక్కటగా అదరను గూడలేదు ఈ అపథనము వాకొంతసేపు చేపట్లు కనబడుచున్నది నా పడిశం భారము వదలినది ఇక్కడ శీతోష్ణస్థితి చాలా అనుకూలమైనదిగా నుండెను మూర్ఖాన్నీ శీతోష్ణస్థితివంటిదిగా నుండెను' అని శ్రీ ప్రకాశ్ గారనిరి

లేపు తాను సర్దారుపటేలును కలిసికొని మణిపూరు వ్యవహారములను ఆయనతో చర్చించునని శ్రీ ప్రకాశ్ గారనిరి ఇచ్చట ఆయన రెండురోజులుండి శనివారమునాడు అహమ్మదాబాదు మీదుగా ఢిల్లీ వెళ్లును

ధారిలో జరిగిన సంఘటన వివరలు

బొంబాయి, సెప్టెంబరు 7 ఆసామ్ గవర్నరు శ్రీ ప్రకాశ్ గారిని బొంబాయికి తీసికొని వచ్చుచున్న 'డవ్ విమానము' 7 గురు కూర్చుండుటకు తావు కలది పాలన్‌పూరుకు 30 మైళ్లు పశ్చిమమునన్న దీసాదగ్గర ఒక నదీతీరమ్యైపై తప్పనిసరిగా దిగవలసిన దయ్యెను శ్రీ ప్రకాశ్ గారును, విమానములో నుండిన యితరులును, విమాన చోదకులును సురక్షితముగా నున్నారు దీసావద్ద పనిచేసియున్న జిల్లా కలెక్టరు విమానము నదీతీరమ్యైపై దిగినవృత్తాంతమును విని అచ్చటికివచ్చి శ్రీ ప్రకాశ్ గారిని దీసా తీసికొని వెళ్లిరి ఈ రాత్రి ఆయనఅచ్చట విశ్రమించుచున్నారు

మణిపూరు సంస్థాన భవిష్యత్తు విషయమై భారత ప్రభుత్వ సంస్థాన శాఖవారు కూలించిన తాత్కాలిక నిర్ణయముల విషయమై ఉపప్ర

డాలరు కొరత : వాషింగ్‌టన్‌లో త్రైపక్ష చర్చలు ప్రారంభం

బ్రిటిష్ ప్రతినిధివర్గ లక్ష్యాలను వివరిస్తూ విదేశాంగమంత్రి ప్రకటన

ఏకప్రపంచస్థాపనకు ఆర్థికసమైక్యత అత్యవసరం

వాషింగ్‌టన్, సెప్టెంబరు 7 అమెరికా బ్రిటన్ కెనడాల ఆర్థికమంత్రులు, ఉన్నత ప్రభుత్వాధికారులు ఈవేళ అమెరికా విదేశాంగ కార్యాలయంలో మధ్యాహ్నం సుమారు 12 గంటకు ఆర్థిక సంభాషణలు ప్రారంభించిరి ఈ ప్రథమ దిన సమావేశం సరిగా 1 గంట 4 నిముషములసేపు జరిగింది

సమావేశంలో అమెరికా కోశాధ్యక్షుడు జాన్ స్నైడర్ బ్రిటిషు విదేశాంగ మంత్రి బెవిన్, ఆర్థికమంత్రి స్టాఫర్డ్ క్రిప్సు, వాషింగ్‌టన్‌లోని బ్రిటిషు రాయబారి సర్ ఆలిక్జాండర్ ఫ్రాంక్స్, మార్షల్ పథక నిర్వాహకుడు పాల్ హాఫ్మన్, కెనడా ఆర్థికమంత్రి డొగ్లాస్ ఆబట్, విదేశాంగమంత్రి లెస్టర్ పియర్సన్, కెనడా రాయబారి హ్యూమ్ రాంగ్ పాల్గొనిరి

బ్రిటిషు కోశాధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్సు స్టెర్లింగు డాలరు సంభాషణలను ఉపక్రమిస్తూ డాలరు అభావాన్ని దాటడానికి మనం వేయవలసిన నేతువును ఒక్కవైపునుంచీగాక రెండు వైపులనుంచీ ఏకసమయాలలో కట్టుకు రావడం మొదలు పెట్టవలెనని అమెరికా కెనడా ప్రతినిధులకు హెచ్చరిక చేసెను

బ్రిటన్ ఆర్థికస్థితియొక్క తీవ్రతను యథాతథంగా వర్ణించి, ఆయవ్యయములను సరిపెట్టకొనే ప్రయత్నంలో బ్రిటన్ చిరకాలం నిరానందమైన జీవనానికి కఠిన వరకానికి పాలుకాకతప్పదని చెప్పెను

దియాధర్మ బిచ్చంగాని ప్రత్యేక సహాయంగాని బ్రిటన్ అడగడంలేదు

భోగ్యవస్తువులకింద ఖర్చు పూర్తిగా తగ్గించేసి, అవసరవస్తువులకింద సరిగా అవసరమైనవాటికే ఖర్చుపెడుతూ ఆయవ్యయములను సరిపెట్టడానికి బ్రిటన్ కృతనిశ్చయమైయున్నది దిగుమతులను తగ్గించి వేయడం ఎంత బాధాకరమైనప్పటికీతప్పదు బ్రిటన్ తన ఎగుమతులను ఇతోధికంగా డాలరు మార్కెట్లకు మళ్లించడానికి కృషి చేయగలదు కాని ఈ కృషి ఎంతవరకు ఫలప్రదం అగుతుంది అన్నది ఆయా దేశాలు అవలంబించే వాణిజ్య విధానాల మీదకూడా కొంతవరకు ఆధారపడి ఉంటుంది కాబట్టి అమెరికా కెనడాలు మా యొక్క డాలరు సంపాదనకు వృద్ధిచేసుకోవడానికి మునుపటికన్న ఎక్కువగా అవకాశాలు కల్పించగలవని, ఏర్పడియున్న అవకాశాలను పదిలపరచగలవని ఆశిస్తున్నాము

అంతర్జాతీయ వాణిజ్యంనిరంతరాభివృద్ధి చెందుతూ, ప్రతిదేశము తన దిగుమతి ఎగుమతులను తన ఇష్టమువచ్చిన ప్రాంతమునుండి లేదా ప్రాంతమునకు స్వేచ్ఛగా జరుపుకోడానికి వీలైన పరిస్థితులు ఏర్పడవలెను ఈ విధమైన స్థితిని సాధించడానికి ప్రపంచంలోని అన్ని దేశాలతోపాటు బ్రిటన్‌కూడ యథాశక్తిగా తోడ్పడగలదు ఇదే తన సంకల్పమని బ్రిటన్ అనేక పర్యాయాలు ఉద్ఘాటించియున్నది అంతర్జాతీయ వాణిజ్యం సంకుచితం అవడంవల్ల ప్రపంచంలో అన్ని దేశాలకన్న ఎక్కువగా దెబ్బతినేది బ్రిటనే

అడిగాక తక్షణ పరిస్థితికూడా చాలా భయకారణంగానే ఉన్నది స్టెర్లింగు ప్రాంతపు నిలవలకు ధర్మకర్తలమైన మేము స్టెర్లింగుయొక్క పరపతిని కాపాడడంలో ప్రత్యేక బాధ్యతను వహించవలసిన వారం అయి ఉన్నాము పరిస్థితిని కుదురుచేట్టడానికి మాకు స్వతః చేయడానికి వీలైనదంతా చేస్తున్నాము" అమెరికా కోశాధ్యక్షుడు జాన్ స్నైడర్ ఈవిధంగా ఉపన్యసించెను "బ్రిటన్ డాలర్ కొరతను తీర్చడంలో అమెరికా సర్వశక్తులా తోడ్పడగలదు డాలరు ప్రాంతానికి స్టెర్లింగు ప్రాంతానికి శుద్ధ సంబంధం స్వస్థంగా ఉండేట్లు చేయాలి ఈప్రయత్నంలో బ్రిటన్ మావద్ద ఏవిధమైన సాయం అపేక్షిస్తున్నదో తెలుసుకోవడమే ఈ సమావేశంలో మా ఉద్దేశ్యం

మీరు ఇంతవరకు యెంత పురోగమనం సాధించిందీ, ఏయే కష్టాలు యిప్పుడు మిమ్ము ఎదుర్కొంటున్నదీ, యూరోపియ పునరుద్ధరణ కార్యక్రమంకింద సాయం తగ్గిపోతున్నకొద్దీ దానికి పరిహారంగా మీరే యే చర్యలు గైకొనవలచిందీ, ఇదంతా మీగ్రద్ద వివరంగా వినగోరుతున్నాము"

దీనికి ప్రత్యుత్తరంగా సర్ స్టాఫర్డ్ క్రిప్సుపై ఉపన్యాసం చేసెను

కెనడా ఆర్థికమంత్రి డొగ్లాస్ ఆబట్ ఉపన్యసిస్తూ, ప్రపంచంలో ఏర్పడిన డాలరు కొరతను తీర్చగలందులకై అమెరికా తన అంతర్జాతీయ ఆర్థిక విధానాన్ని సవరించుకోవలెనని, తాను అవలంబించుచున్న సుంకముల విధానము విదేశీ పెట్టుబడి విధానము ప్రస్తుత పరిస్థితులకుఎంతవరకుతగ్గియున్నదో అమెరికా పరిశీలించిచూచుకొనవలెనని చెప్పెను

ప్రపంచ డాలరుకొరతను తీర్చడంలో అమెరికాతోపాటు కెనడాకూడా బాధ్యత వహించి సహకరించవలెను అని ఆబట్ అనెను

అంతర్జాతీయ ఆర్థికరంగంలో కార్యస్వాతంత్ర్యం ఉన్నదేశం ఒక్క అమెరికాయేనని కాబట్టి అమెరికాయే పరిష్కార మార్గం ఉద్దేశించడానికి అన్నివిధాల తగియున్నదని ఆబట్ విజ్ఞప్తిచేసెను

సమావేశానంతరం జాన్ స్నైడర్ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, మంత్రులు మళ్ళీ మధ్యాహ్నం 3 గంటకు సమావేశంఅవుతారనీ, ఇంతవరకు నిర్దిష్టంగా కార్యక్రమం ఏదీ నిర్ధారించబడలేదనీ చెప్పెను

ఆర్థిక సంభాషణలకు ఒకే కాలపరిమితి అంటూ పెట్టుకోలేదనీ, బహుశా సంభాషణలు వచ్చే ఆదివారం వరకు అపైన కూడా సాగుతవనీ, చెప్పెను చర్చనీయాంశం చాలా గురుతరమైనదనీ, బ్రెట్టన్‌వుడ్స్‌లో స్థాపించిన సంస్థలు వాణిజ్యాభివృద్ధి పథకాలు ఇత్యాది కార్యక్రమాలలో ప్రతిఫలితం అవుతున్న అమెరికా ఆర్థికవిధానానికి లోబడి ఈ సమస్యకు పరిష్కారమార్గం చెదకవలసి ఉంటుందనీ స్నైడర్ అనెను బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టుబెవిను, ఆర్థిక మంత్రి సర్ స్టాఫర్డ్‌క్రిప్సు ఇంగ్లండు నుండి ఆర్థిక సంభాషణల నిమిత్తం వాషింగ్టన్‌కు వస్తూ దోవలో న్యూయార్కులో కొద్దిసేపు ఆగిరి.

న్యూయార్కులో బెవిన్ పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ, తాను అప్పు పెట్టమని అడగడానికి రాలేదనీ, ఇతరులమీద దోషా లెన్నడానికి గాని మామీద ఇతరులు దోషాలు ఎన్నుతుంటే విని ఊరుకోడానికిగాని అంతకన్నా రాలేదనీ అనెను

రాజకీయ, ఆర్థిక రంగములలో రెంటిలోను ప్రపంచం అవిభక్తమై సమైక్యత సాధించవలెనని, ప్రపంచ శాంతికి ఇదే తరుణోపాయమనీ, ఏక ప్రపంచ సాధనా ప్రయత్నమే తన రాకయొక్క ఉద్దేశ్యమనీ బెవిన్ అనెను

747 మంది బర్మా కాందిశీకులు విశాఖపట్నానికి రాక

ఈవేళ పాయింట్రం 747 కాందిశీకులు బర్మానించి యస్ యస్ జలగోపాలలో ఇక్కడికి వచ్చారు వీరిలో 447 మందిని ప్రభుత్వ వ్యయంమీద వారి వారి స్థానాలకు పంపుతున్నారు

భారత ప్రభుత్వ రవాణాశాఖమంత్రి కె సంతానం రేపురాత్రి ఇక్కడికి వస్తున్నారని తెలుస్తున్నది ఆయన ఇక్కడ ఉన్నప్పుడు సింధియా నౌకా నిర్మాణ కేంద్రము, నౌకా స్థావరము దర్శిస్తారు కె సంతానం ఇక్కడకు వచ్చినప్పుడు డాక్టర్ సి ఆర్ రెడ్డిగారికి అతిథులుగా ఉంటారు డాక్టరు సి ఆర్ రెడ్డిగారు వారిరాక సందర్భంలో ఒకవిందుఏర్పాటు చేస్తున్నారు

శనివారం కె సంతానం ఇక్కడినించి వెళ్లిపోతారు ఈలోపున వారికి వర్తక సంఘమువారొక నివేదిక సమర్పిస్తారని తెలుస్తున్నది (స్వ వి)

ముగ్గురు గ్రామీణుల హత్య

మానుకోట, సెప్టెంబరు 7 ఈ తాలూకా కొల్లాపురంమీదికి సాయుధ కమ్యూనిస్టులు కొంతమందివచ్చి కోయ రైతు బూరనుపెద్దులును గొడ్డలితో నరికి చంపివారు గార్ల జాగీరుగ్రామ ప్రాంతంలో ఇద్దరు కోయలను చంపినట్లు తెలిసినది డోర్నకల్లులోని నిజాంపోలీసుల దగ్గరవున్న 80 తోటాలుపోయిననీ, డి వై యస్ పిగారు విచారణ జరుపుచున్నారనీ తెలిసినది

స్థానికనుహిళలు ఈ రోజు ఒక సంఘము స్థాపించి దీనికి అధ్యక్షురాలు యస్ మాణిక్యమ్మ ఉపాధ్యక్షురాలు, సుసుణాదేవి, కార్యదర్శిని అహల్యాదేవిగార్లు

బీబీనగరు కేసు

హైదరాబాద్, సెప్టెంబరు 8 1948 జనవరి 10 వ తేదీన బీబీనగరులో దాడీ, గృహదహనం మొదలైన దురంతాలు జరిపినట్లు కాశింరజ్వీ మీదా, మరి 6 గురి మీదా మోపబడినకేసు ఈ వేళ ప్రత్యేక విచారణ సంఘం ఎదుట ప్రతిపాదించబడి సోమవారంనాటికి వాయిదా వేయబడినది ఈ కేసులో పై 7 గురేకాక మరి15 మంది నిందితులు పరారి అయినవారు వున్నారు వీరిలో రజ్వీ కొడుకు కూడావున్నాడు

బీబీనగర్ కేసును హాయిదా వేసిన తరవాత ఆలంద్‌లో హత్యకేసు విచారణకు వచ్చింది 1948 సెప్టెంబరులో గుల్బర్గా జిల్లాలోని ఆలంద్‌లో 9 మంది వ్యక్తులను హత్యచేసినట్లు రజ్వీమీద మరి 54 మంది మీదా కేసు పెట్టబడినది ఈ విషయమై ప్రభుత్వం దగ్గరినుంచి రావలసిన కొన్ని ఉత్తరువుల కోసం ఎదురు చూస్తున్నామని అడ్వకేట్ జనరల్ చెప్పటంవల్ల ఇదికూడా సోమవారానికి వాయిదా పడ్డది

నదిలో మునిగిన కుర్రవాడికి గజరాజు ప్రాణభిక్ష

భాగల్పూర్ సెప్టెంబరు 6 గత ఆదివారం కోశనదిలో గోమతీ ఘాట్‌వద్ద నడి ఏళ్లో పడర మునిగి 12 గురికి పైగా మరణించారని తెలుస్తున్నది గోమతీఘాట్ మధిపురానికి తూర్పుగా ఉన్నది తరువాత 7 మృత శరీరాలు దొరికాయి

భాగల్పూరు జమీందారుకు సంబంధించిన ఏనుగు ఒకటి చాలా మంది ప్రాణాలు రక్షించడానికి సహాయపడింది ఈ ఏనుగు 10 అడుగుల లోతు నీటిలో పడివున్న ఒక ఎల పాణ్ణి పైకి ఎత్తి ప్రాణాలు రక్షించింది ఈ పడవలో మధిపురాన్నించి సింఘేశ్వరస్థానకు పోతూన్న ప్రయాణీకు లున్నారు

షో బుల్లా ఖాన్ హత్య కేసు

మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ క్రాస్ పరీక్ష

సికందరాబాద్, సెప్టెంబరు 8 షోబుల్లా ఖాన్ హత్యకేసులో కాశింరజ్వీ, అబ్దుల్ మునీంఖాన్, మొహిస్సిన్ రాజాలను విచారిస్తున్న ప్రత్యేక న్యాయవిచారణ సంఘం వారు నేటిఉదయం సమావేశమైనప్పుడు షోబుల్లాఖాన్ బావమరది మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్‌ను డి ఫెన్సు వారు క్రాసుపరీక్ష చెయ్యటం కొనసాగించబడింది.

దుండగులు తమకు కలిగించిన గాయాల నుండి రక్తం కారకూ యింటిపద్ద కింద పడిపోయియుండగా తను కకలవల్ల ఇంటిలోని వారు 5 గురు బయటకువచ్చారని ఇస్మాయిల్ ఖాన్ చెప్పెను వారు తన చెల్లెలు (షోబుల్లాఖాన్‌భార్య) అపెబిడ్డ, తనచిన్నచెల్లెలు అమ్మమ్మ ఒక ఆడ పని పనివిషి పోలీసులు అక్కడకు వచ్చేటప్పటికి షోబుల్లాఖాన్ మూర్ఛితుడున్నాడు సంఘటన జరిగిన అరగంటసేపటికి పోలీసులు అక్కడకువచ్చారు పోలీసులు తనను అడిగిన ప్రశ్నలన్నిటికి జవాబులు చెప్పినానని సాక్షి వివరించెను తర్వాత వారు బయటకుండి ఇంటిలోనికి తీసుకొని పోబడినారు వారిని లోపలికి తీసుకొని వెళ్లినది పోలీసులా లేక వారి మనుషులా అన్నది సాక్షి చెప్పలేకపోయాడు వారిని లోపలికి తీసుకొని వెళ్ళాలని అతని చెల్లెలు చెప్పచుండగా అతడు విన్నాడు తర్వాత ఒక అంబులెన్సు కారువచ్చి వారిని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొనివెళ్లింది అక్కడఅతడు చెప్పినదానిని ఒక మాజిస్ట్రేటు రికార్డు చేశాడు ఏవేళప్పుడు మాజిస్ట్రేటు అక్కడకు వచ్చాడో అతనికి గుర్తు లేదు మాజిస్ట్రేటు అతడు చెప్పినదానిని రికార్డు చేస్తుండగా అక్కడ అతని బంధువులు ఒక డాక్టరు, పోలీసులు ఉన్నారు రంజాన్ చివరి శుక్రవారంనాడు చప్పల్ బజారు మసీదులో రెండవ ముద్దాయిఅయిన మునీంఖాన్ ఒక ఎల్లవాడిని కొట్టినప్పుడు అక్కడ దాదాపు 50 మంది ఉన్నారు వారిలో సాక్షికూడ ఒకడు మునీంఖాన్ ఉన్న వరుసకు వెనుక వరుసలో అతడుండెను ఆరోజున సాక్షి నలుగురు స్నేహితులతో కలసి మసీదుకు వెళ్లాడు

సాక్షి నాలుగు సంవత్సరాల కిందట యు పి రాష్ట్రంనుండి హైదరాబాద్ వచ్చి తన బావమరది అయిన షోబుల్లా ఖానుతో ఉంటున్నాడు అప్పుడు షోబుల్లాఖానుకు మొజంజాహీ మార్కెటు వద్ద బస ఉండేది తర్వాత అతడు బసను కాచిగూడకు మార్చెను కొత్త బసలోకి వెళ్లటానికి ముందు అతడు బి రామకృష్ణారావును కలుసుకొనెను అప్పుడు అతనికి రామకృష్ణారావు జానియరు గులాం దస్తగిరి తెలియదు ఇమ్రోజ్ పత్రిక ప్రతులు దాదాపు 2500 అమ్ముడు పోయేవి ఈ పత్రికను ప్రారంభించటానికి ముందు షోబుల్లాఖాన్ 'రయ్యత్' పత్రికలో ఉపసంపాదకుడుగా నుండెను

రజ్వీ వకీలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, చప్పల్ బజారు మసీదులో మునీంఖాన్ కొట్టిన పిల్లవాడు ఆ సంఘటన జరగటానికిముందే తనకు తెలియునని ఇస్మాయిల్ ఖాను చెప్పాడు మునీంఖాన్ ఆ శుక్రవారాడిని కొట్టుతుండగా సాక్షి చూసెను ఆ తర్వాత ఏమి జరిగిందో సాక్షికి తెలియదు ఈ సందర్భంలో కాశిం రజ్వీ, కల్పించుకొని, 'సమాజ్' ఏ విధంగా చేయబడుతుందో వివరించాడు

రజ్వీ న్యాయవాది క్రాసుపరీక్షచేస్తూ ఇంకా వేసిన ప్రశ్నలకు సమాధాన మిస్తూ సాక్షి ఈ కింది అంశాలు తెలియజేశాడు

"మా ఆఫీసు ఉన్న భవనంలోనే అడ్వకేట్ బూర్గుల రామకృష్ణరావుగారి ఆఫీసు కూడా వుండటంవల్ల ఆయన తరుచుగా మా ఆఫీసుకు వస్తుండేవాడు హత్యకు రెండుమూడు రోజులముందు ఆయన మదరాసు వెళ్లాడు ఆయన షోబుల్లాతో హైదరాబాద్ రాజకీయ పరిస్థితులను గురించి చర్చిస్తుండేవాడు ఒకసారి ఆయన, నరసింగరావుగారు కలిసి షోబుల్లాతో ఐక్యరాజ్యసమితి విషయాన్ని చర్చిస్తుంటగా విన్నాను అయితే ఈచర్చ షోబుల్లా సమితిసమావేశానికి వెళ్ళే విషయానికి సంబంధించిందో లేదో చెప్పలేను

నేను ఆగస్టు 22 వ తేదీన ఇచ్చిన వాజ్మూలాన్ని 25 వ తేదీన మేజస్ట్రేట్ చదివి వినిపించినప్పుడు నాకుమతి స్థిరంగా లేదు ఆరోగ్యం క్రమంగా కుదుటపడుతున్నకొద్దీ విషయాలను సరిగా తెలుసుకోగలిగాను"

సాక్షి చివరివిషయం చెప్పుతున్నప్పుడు రజ్వీ న్యాయవాది రజ్వీవర్గానికివెళ్ళి సంప్రదించి ఈ విధంగా ప్రశ్నించాడు "నీవు మేజస్ట్రేటు ముందు ఇచ్చిన వాజ్మూలంలో మీమీద దాడిచేసినవారు నలుగురనిచెప్పి, ప్రాసిక్యూషన్ పరీక్షలో ముగ్గురే దాడిచేసినట్లు చెపుతున్నారే?"

సాక్షి షోబుల్లామీద ఇద్దరు పడటం నేనుచూశాను అందులో ఒకడు తరవాత నామీదపడ్డాడు వీళ్ళిద్దరుకాక మరి ఇద్దరు నాలుగురోడ్లు కలుసుకునేచోట పరుగెత్తుతూ కనిపించారు మాకు పలాం చేసినవాళ్లు ముగ్గురే అయినప్పటికీ ఇంకా ఇద్దరు వెనకకాపుకాస్తూఉండవచ్చును

రజ్వీ న్యాయవాది ఇప్పుడు నీవు చెప్పేదాన్నిపట్టి నలుగురి కన్నాకూడా ఎక్కువమంది ఉన్నట్లున్నదే?

సాక్షి మా మీద దాడిచేసినవారు ముగ్గురే అనటానికి సందేహంలేదు కాని అప్పటి గాబరాలోఅంతా నామీద పడుతున్నారని నేను అనుకొని ఉండవచ్చును

విచారణ శనివారంనాటికి వాయిదా పడేటప్పటికి ఇస్మాయిల్ ఖాన్ క్రాస్ పరీక్ష పూర్తికాలేదు

ఇండొనీషియాలోని 282 "స్వదేశ సంస్థానాలు"

భవిష్యత్ సంబంధాలు. హేగ్‌లో చర్చ

హేగ్, సెప్టెంబరు 8 ఇండొనీషియాలో 282 స్వయంపాలిత ప్రాంతాలు వున్నాయి ఇవ్వాళ హేగ్ సమావేశంలో వీటికి, కొత్తగా ఏర్పడనున్న ఇండొనీషియా సంయుక్త రాష్ట్రాలకు మధ్య సంబంధాలు ఎట్లా వుండాలి అనే విషయం చర్చకు వచ్చింది

పూర్వం వీరికి డచ్చి రాచరికానికి మధ్య ఏర్పాటు చేసుకున్న కాంట్రాక్టు పత్రాలద్వారా ఈ సంబంధాల ఏమిటో నిర్ణయింపబడుతూ వుండేవి

ఈ కాంట్రాక్టులు రెండు రకాలుగా వుండి, కొన్ని ఆ ప్రాంతాల పాలకుల జీవితాంత కాలవ్యవధి కలిగినవన్నీ, మరి కొన్ని ఒకటి, రెండు సంవత్సరాల పరిమితి కలిగినవన్నీగా వుండేవి

పోతే ఈ కాంట్రాక్టులలో ముఖ్యంగా మూడు మరతులను విధించడం డచ్చి రాచరికంవారి ఆచారంగావుంది (1) వీరెవరు ఇతర రాజ్యాలతో రాజకీయ సంబంధాలు పెట్టుకోగూడదు (2) వారు డచ్చి వారికి పూర్తిగా సామంతులు (3) డచ్చి వారి ఆజ్ఞలను ఎప్పుడూ శిరసా వహించాలి వీటిని అంగీకరించి, కొన్ని అధికారాలన, ఆర్థికమైనవి, పాలనవిషయమైనవిమాత్రంవారుఅనుభవిస్తూవుండేవారు

ఇప్పుడు ఇండొనీషియా సంయుక్త రాష్ట్రాలంటూ కొత్త రాజ్యం ఇచ్చట ఏర్పడుతున్న కారణంగా వీటికి, దీనితో గల సంబంధబాంధవ్యాలను నూతనంగా పునరాలోచించవలసిన అవసరం వచ్చింది రౌండ్ టేబుల్ సభ తాలూకు సారధ్యసంఘానికి సంబంధించిన రాజకీయ సంఘానికి చెందిన ఉపసంఘం వారు ఈరోజున ఈ కాంట్రాక్టులను పరిశీలిస్తున్నారు ఇప్పుడు ఇక కొత్త కాంట్రాక్టులను ఏర్పాటుచేయాలంటే, వాటిని ఇండొనీషియా రిపబ్లిక్ చేయూనా? లేక పోతే సెదర్‌లాండ్సు - ఇండొనీషియన్ యూనియన్ చేయాలా? అన్నది ఇంకా నిర్ధారితంకాలేదు.

ప్రస్తుతం ఈ ఉపసంఘం చర్చల్లోఒక కొత్త అంశం ప్రాదుర్భవించే సూచన కనపడుతున్నది ఈ ప్రాంతాల పాలకులు వున్నారుగదా? వారికి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రాతినిధ్యం కల్పించాలా? అక్కరలేదా? అన్నది ఈ అంశం

పోతే ఈ ప్రాంతాల విషయంలో రిపబ్లికన్‌ల అభిప్రాయం ఎట్లావున్నదో నేడు కొంచెంగా బయటకు పొక్కింది ఈ ప్రాంతాలన్నీ పూర్తిగా భూస్వామ్య పద్ధతిమీద నడిచేవిఅయినా ప్రకృతాన్ని అనుసరించి వారిని అట్లావుంచడమే మేలుగా వీరు భావిస్తున్నారు కాగా వారు ఇండొనీషియా సంయుక్త రాష్ట్రాలలో భాగస్వాములుగా వుండేనిమిత్తం వారితో దీర్ఘకాలికములు అల్పకాలికములు అయిన కాంట్రాక్టులను ఏర్పాటు చేసుకోవడంకూడా సుగమమైన విషయంగానే వారు భావిస్తున్నారు

ఇండొనీషియా స్వతంత్ర రాజ్యాంగాన్ని, ఇండొనీషియన్ స్వాతంత్ర్య ఆశయ ఆదర్శాలను వారు పాటించి వ్యవహరించే పక్షంలో వారిపట్ల కనికరంతో తాము ప్రవర్తించగలమని రిపబ్లికన్‌లు అంటున్నారు

కాశ్మీర్ కమిషన్ సూచనల నిరాకరణ

1-వ పేజీ తరువాయి

యథార్థంగా శిక్షించవలసిందని సమితికి సిఫార్సుచేయడం బదులు కమీషన్ అసలువిషయాలను పులిమిపుచ్చి పాకిస్తాన్‌తో ఒకటీ ఇండియాతో వేరొకటీ చెబుతూ, పరిస్థితిని మరింత అధ్వాన్నం చేసింది

వివాదాంశాలను మధ్యవర్తి తీర్పుకు వదిలివేయాలనీ, నిమిత్తము మధ్యవర్తిగా నియమించవలెనని కమీషన్ చేసిన ప్రతిపాదన పాకిస్తాన్ ప్రేరేపణమీద జరిగిందనీ, ఈ స్థితిలో పాకిస్తాన్ ఆ ప్రతిపాదనను స్వీకరించడంలో ఆశ్చర్యం ఏమీ లేదనీ, న్యూఢిల్లీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నవి కాని అసలు ఆశ్చర్యమైన విషయం ఏమంటే ట్రూమన్ అట్లీలు ఈ పాక్షిక ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడం, వీరి విషయంలో ఈ విధంగా శౌర్యం కల్పించుకోవడం ఇక్కడివారికితీవ్రసామర్షకారణం అయింది యథార్థాన్నుపూర్వంజపానును దువ్విబులువులు పెట్టినదానికి పర్యవసానంగా ఎట్టి ఫలితం కలిగిందో పాకిస్తాన్ విషయంలోనూ అటువంటి ఫలితమే కలుగగలదు పాకిస్తాన్ దురాక్రమణను వెనుకవేసుకొని రావడంవల్ల ఇండియాలోగాని ప్రాగ్దక్షిణ ఆసియాలోగాని శాంతి వీర్యడదు న్యాయబుద్ధి, శాంతికి దోహదం చేయాలన్న కోరిక నిజంగా ఉన్నటయితే, పాకిస్తాన్‌కు నిర్మొహమాటంగా ఎదిరించి, ఇండియాకు తానుచేసిన వాగ్దానాలను కమీషన్ తుచ తప్పకుండా చెల్లించాలి

ఇట్లా చేయడానికి బదులు కమీషన్ ఇండియా మెడలు విరిచి మధ్యవర్తిని ఒకక్షణ తెచ్చిపెట్టడానికి ప్రయత్నిస్తోంది కేవలం ప్రతిపాదన చేయడంతో ఊరుకోక ట్రూమన్ అట్లీలనుకూడా ఈ వ్యవహారంలోకి దింపి, ఎలాగైనా వంచిస్తూ ఒప్పించాలని కమీషన్ గుమ్మ్రియత్నం చేసింది ఈ చేష్టవల్ల ఇండియాలో కమీషన్ పరువు ప్రతిష్ఠలు చాలా దెబ్బతిన్నవి ఇకనైనా కమీషన్ ఇంటిదోవపట్టి భద్రతా మండలికి తన అసమర్థతను నివేదించుకోవడం మంచిది

పోతే, పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను తన సైన్యాలను కేంద్రీకరించడం మొదలుపెట్టిందన్న విషయంకూడా ఇండియాకు తెలియకుండాలేదు మళ్ళీకాశ్మీర్ మీదవెళ్లి పడవలసిందని పరిహాస్యరాష్ట్ర ప్రధాని దుండగులను రెచ్చగొడుతాడన్న విషయంకూడా భారత ప్రభుత్వం గమనించింది దుండగులకుకాశ్మీర్ మీదికి మళ్లితే, ఆఫ్ఘనిస్తాన్‌లో పొరుపు కొంతవరకు తగ్గి మళ్ళీ కాస్త వ్యవధి చిక్కుతుందని పాకిస్తాన్ అభిప్రాయమై ఉండవచ్చును, ఏది ఏమయినా ఈ విషయమై ఇండియా ప్రభుత్వం జాగరూకతవహించి యున్నదనీ, వెనుకాడకుండా అవసరమైనవెంటనే తగిన చర్యలు గైకొనగలదనీ పాకిస్తాన్ గ్రహించడం మంచిది

కాశ్మీర్ మంత్రి హెచ్చరిక

శ్రీనగర్, సెప్టెంబర్ 7 'కాశ్మీర్ భవితవ్యాన్ని గూర్చిన నిర్ణయంలో ఇతరుల ప్రమేయాన్ని మేమెంత మాత్రం సహించబోవడం లేదు అని కాశ్మీర్ సంస్థాన అభివృద్ధి శాఖామంత్రి ఖ్వాజీ గులాం అహ్మద్ నేడు సంస్థాన చిత్రకళా మహాసభ ప్రథమ వార్షికసమావేశంలో మాట్లాడుతూ స్పష్టంచేశారు

తాను మాట్లాడుతున్నదంతా బాధ్యతను తెలిసే మాట్లాడుతున్నానంటూ, ఏ సైదేశికరాజ్యంగూడా కాశ్మీర్‌ను నాశనం చెయ్యలేదని ఆయన అన్నాడు నాశనంచెయ్యాలని ఒకవేళ ఎవరన్నా ప్రయత్నించినట్లయితే ఇంతవరకు కనిని ఎరుగని అంతర్జాతీయ రాజకీయ విపర్యాసాలు సంభవిల్లగలవనిగూడా ఆయన హెచ్చరించారు

కాశ్మీర్ చిన్న దేశమే కావచ్చు ఆ దేశానికి వున్న పదపాయాలు అంతకన్నా అల్పమైనవి కావచ్చు అయినా మా స్వయంనిర్ణయాధికారాన్ని మంట గలిపేవారిని ఎదిరిసైనా పరే మేము ప్రతిఘటించి తీరుతాం అని ఆయన స్పష్టంగా ప్రకటించారు

బ్రిటనులో మనస్తాపం

(1-వ పేజీ తరువాయి)

ముఖ్యంగా ఆసియాలో ప్రవర్తిల్లుతున్న రాజకీయ వాతావరణాన్ని చూచి ఈ విషయాన్ని పురస్కరించుకొని ఇండియా పాకిస్థానుల మధ్య సంబంధాలు త్రాడు తెగిపోకుండా వుండాలని మాత్రమే బ్రిటన్ వాంఛిస్తున్నది ప్రస్తుత పరిస్థితి ఇరుదేశాల మధ్య సంబంధాలను కలతపెట్టేదిగావున్నదన్న చింత ఒక్కటి బ్రిటన్‌ను పట్టుకొని ఏడిపిస్తున్నది

కాగా, కాశ్మీర్ విషయంలో ఇంతకు పూర్వంగూడా బ్రిటిష్, భారత ప్రధానుల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి వాటిని బయటపెట్టే ఉద్దేశం బ్రిటన్‌కు ఎంతమాత్రమూ లేదని అధికారవర్గాలవారు అంటున్నారు ఒక్క కాశ్మీర్‌నుగూర్చే కాకుండా ఇంకా అనేక విషయాలను గూర్చి వీరి ఇద్దరిమధ్య కావలసినంత ఉత్తరప్రత్యుత్తరకాండ నడిచిందట

పోతే కాశ్మీర్ కమిషన్‌లో పనిచేస్తున్న వ్యక్తులలో కొంతమందిపట్ల ఇచ్చటి రాజకీయ వర్గాలలో తీవ్రమైన జాగరూకత బలిసింది అందులో కొందరి నడవడిక సవ్యంగాలేదని వీరు భావిస్తున్నారు అంతేకాకుండా వారు కాశ్మీర్ రాయబారాలను అదేపనిగా పొడిగిద్దామనే ఉద్దేశంలో వున్నట్లు కన్పిస్తున్నదని ఈ వర్గాలవారు అంటున్నారు ఈ కమిషన్ సభ్యులు ఢిల్లీలో ఒక మాట, పాకిస్థాన్‌లో ఇంకో మాటా చెప్పి వ్యవహారాన్ని పొడుచేసేవిధానాన్నికూడా వీరు నిరసిస్తున్నారు

పరిస్థితి అంతగా బాగుండలేదని అంగీకరిస్తూ ఈ విషయంలో ఇండియా పాకిస్థాన్లు గనుక కొంచెం రాజకీయ వేత్తృత్వాన్ని ప్రదర్శించినట్లయితే పరిస్థితి సానుకూలపడుతుం దన్న నమ్మకం వీరికి గట్టిగా వుంది అందువలన జనానికి జనం, ధనానికి ధనం వూరికే వస్తమాతున్న ఈ విపరీత పరిస్థితి శాంతి వహించి, సర్వసూశివంకరంగా పరిణమించగలదని వీరు భావిస్తున్నారు

త్వరలో హైదరాబాదు రైల్వేల విలీనం

(1-వ పేజీ తరువాయి

ఒక మణుగునకు 2 అణాలు, కొన్ని స్టేషన్లలో అర్థణా, సంస్థానంలోనిమిగిలిన స్టేషన్లలో రెండు దమ్మిడీలు వసూలు చెయ్యబడుతున్నదనీ, యిది అధికమైన చార్జీగా భావించనీ సంతానం అన్నారు గూడ్సుబండ్లలో వచ్చిన బొగ్గులో అధికార్లు దొంగిలిస్తున్నారన్న కేసులను వర్తకులు తనదృష్టికి తెచ్చినట్లయితే, అటువంటి వాటిని గురించి విచారణ జరిపించగలమనిఅన్నారు మొదటి తరగతి ఛార్జీలను తగ్గించవలెనని చెప్పిన దాన్ని గురించి ప్రస్తావించి, యితర గ్రాగ్యవంతుల కొరకు ఉద్దేశింపబడిందనీ, వారు దానిని చెలించుటకు సిద్ధంగా ఉండగా తాము ఎందుకు తక్కువ తీసుకోవాలని భారత రాజ్యాంగపరిషత్తు అభిప్రాయమనీ అన్నారు మొదటి తరగతి కావలసిన చోట్లే ఆ పెట్టెలుండునీ, ఖాళీ అయిపోగానే అవి రైళ్ళనుండి తొలగించబడునని అన్నారు నిజాం సంస్థాన రైల్వే సలహాసంఘాన్ని గురించినప్పుడు నుండలి హక్కులు పరిశీలించడమునని అన్నారు రైల్వేఛార్జీలను తగ్గించవలెనన్న దాన్ని గురించి ప్రస్తావించి, యితర దరలు 3 రెట్లు4రెట్లు పెరగగా రైల్వే ఛార్జీలు బాదాపు15%కు పెంచబడినవనీ,యీ విషయాన్నివారుగుర్తించాలనీ,1948రైల్వేఛార్జీలు సవరించబడినాయనీ, పాత ప్రభుత్వంనాటి ఛార్జీలే యింకా ఉన్నాయనటం సబబుకాదనీ అన్నారు

విజయవాడనుండి బొంబాయికి ఒక రైలును నడప



టెండరు

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే

నార్తు ఈస్టు లైనుమీద "కలమంచి అల్లూరురోడు మధ్య 118/18 మైలుద్దు సెం 419 గ బ్రిడ్జి పునర్నిర్మించుటకు కాంట్రాక్టు కోరుచు యీ పత్రిలో యీనెల 4, 6 తేదీలలో ప్రచురింపబడి టెండరు నోటీసు యిందుమూలముగా రద్దు చేయడమయినది

ఏజంట్లు కావలెను

నెల 1 కి రు 75 ల జీతము మీద ప్రసిద్ధిచెందిన మా బ్లేడ్ నల్లుల నివారిణి చూర్ణమును రెడీమేడ్ దుస్తులను ప్రతి నగరమందును విక్రయించుటకును అర్హుల్లు పేర్కొనవంపుటకును ఏజంట్లు కావలెను ప్రత్యేక షరతుల మీద స్థానికులు కూడ కావలెను బ్లేడ్ కాంపిల్సుకును రెడీమేడ్ దుస్తుల కాంపిల్సుకును అ 4 స్టాంపు లతో దరఖాస్తులు ఎంపోరెదము సరోజా యిండస్ట్రీస్ 15 అంజుమను వీధి గుడియాత్తం ఫ ఆర్కాటు

యెత్తుకు పైయెత్తు

మాయ మందులను అమ్ముచుండు

వారి యెత్తుకు పైయెత్తు గుణమునకు పూచీయని బిల్లుపై వ్రాసి యిమ్మనడమే గుణం చేయకుంటే డబ్బు తిర్గి పుచ్చుకొనడమే

పిల్లల ఆరోగ్యానికి జె డబ్ల్యు డిపో వారి గ్రైప్ టానిక్ గుణానికి పూచీయిచ్చి వర్తకులమ్మెదరు మీ గ్రామంలో లేకుంటే వెంటనే ఆర్డరు ఇప్పించండి వర్తకులచేత

వి యస్. నారాయణ సన్సువారికి,
H O కాకినాడ

బ్రాంచీలు: విజయవాడ విజయనగరం విశాఖపట్నం అనకాపల్లి

For the man who has no time to lose...

20 మైక్రోన్సు రోల్డ్ గోల్డ్ వైయిర్ జెమ్ స్టీల్ బాక్ లివర్ 15 జూయల్ మూవెంట్ సెంటర్ సెకెండ్

OLMA Rs 86/

Awco

Swiss Precis on Watches
ASSOCIATED WATCH COMPANY
Sol Ag t
EXCELSIOR WATCH CO LTD
(Watch & Clock Dept)
64A Abdul Rehman St
P O Box No 3001
Bombay 3

Adverts Ltd

న్యాయకార్యశాఖల విభజన

సిబ్బంది చేర్చుకొను పద్ధతి

చెన్నపట్నం, సెప్టెంబరు 7 మదరాసుమంత్రివర్గ న్యాయకార్యశాఖలవిభజన ఉపసంఘంవారు నేడు ప్రధాని కుమారస్వామిరాజాగారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్రాటు, చెంగల్పట్టు జిల్లాలలో సిబ్బందిని చేర్చుకొను విషయమై చర్చించి తీర్మానము చేసిరి. ఇద్దరు సబ్ డివిజనల్ మేజస్ట్రేట్లు జిల్లా మునసబులు నుండి నియమింపబడుదురు సబ్ మేజస్ట్రేట్ లను ప్రభుత్వంవారు శాశ్వతికంగా నియమించి తిర్వాత పబ్లిక్ సర్వీసు కమిషనువారి ద్వారా భాయము చేయింతురు ఉద్యోగములకు అభ్యర్థులను కోరుచూ పత్రికలలో ప్రకటించబడునని న్యాయమంత్రి మాధవమీనన్‌గారు నేడు తెలిపిరి

మ్యూర ఆర్ డి ఓలు, యిద్దరు డిప్యూటీ తహసీల్దార్ల ఉద్యోగములు రద్దును ప్రధానిదిగా వ్యాఖ్యానము చేయుచు 40 యేండ్లుగా యీ ఆదర్శము కోసం కాంగ్రెస్ పోరాడుచున్నదనియు దానిని నిలుపుట అమలు చేయుచున్నామనియు యిందువల ఖర్చుతగ్గించే ఉద్దేశ్యము లేదనియు తెలిపిరి

హరిజనక్షేమ సంఘమూచనలను మంత్రివర్గమువారు చర్చించి కొన్నింటిని అమలు చేయుటకు తీర్మానించిరి 8 జిల్లాలలో యీవ్యవహారములను చూచుటకు డిప్యూటీ కలెక్టరులను జిల్లా హరిజన క్షేమాధికారులుగా నియమించుటకును మిగతా జిల్లాలలో డిప్యూటీ తహసీల్దార్లే యీ వ్యవహారములు చూచుటకును తీర్మానంచేసిరి

మదరాసులో డైరెక్టరు కార్యాలయములో నొక డిప్యూటీ కలెక్టరును యీ వ్యవహారములన్నీ చూచుటకు నియమించుటకు తీర్మానించిరి

1948—49 సంవత్సరములో హరిజన క్షేమకార్యములకు జనరల్ రెవిన్యూనుంచి ఖర్చుపెట్టిన మొత్తమును ప్రాతిపదికగా తీసుకొనుటకు తీర్మానించిరి 15 లక్షలు యీపేటికి ఖేటాయించబడి 20 లక్షలు ఖర్చైనచో మిగతా 5 లక్షలు హరిజన క్షేమనిధి నుండి ఖర్చుపెట్టుటకు తీర్మానించిరి

ప్రాతిపదిక విద్యాసంస్థలకు గ్రాంట్లు

మంత్రివర్గ నిర్ణయం

చెన్నపట్నం, సెప్టెం 7 ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారి అధ్యక్షతను మదరాసు మంత్రివర్గంవారు నేడు సమావేశమై ప్రాతిపదిక విద్యాపాఠశాల భవనములకు సగముమండి 8 వంతు వరకు ఖర్చు భరించుటకు గ్రాంటుల నిచ్చుటకు తీర్మానము చేసిరి సీనియర్ పాఠశాలలకు 7 వేలనుండి 15 వేలవరకును జూనియర్ పాఠశాలలకు 4 వేలనుండి 9 వేల వరకును గ్రాంటు పెంచుటకు తీర్మానముచేసిరి.

ప్రాతిపదిక విద్యకు ప్రోత్సాహమిచ్చుటకు 10 లక్షల రూపాయలు యిందు నిమిత్తం ఖేటాయింపబడినది

కార్పొరేషను మీద మాండమస్ దరఖాస్తు

చెన్నపట్నం, సెప్టెంబరు 7 పురుసువాక్కంలో నొకకట్టెల దుకాణదారుడైన బాలకృష్ణచెట్టి అనువాడు నెం 22 వంకటాచలం వీధిలో కట్టె దొడ్డి పెట్టి వ్యాపారం సాగించుటకు కార్పొరేషను వారు లైసెన్సు నివ్వ నిరాకరించిరి పై వర్తకుడు కట్టెల దుకాణము పెట్టబోయిన కొత్తస్థలము ఒక యిరుకైన సందులో నున్నందున అక్కడ కట్టెలబండ్లు రావడంవల్ల యితరులకు యిబ్బంది కలుగునన ఉద్దేశ్యముతో కార్పొరేషను లైసెన్సు ఇవ్వలేదు దానితో పాటు కార్పొరేషనువారు ఆవ్యాపారస్థుడు పై స్థలములోనుంచి యుండిన తూకముల పరికరములు, గొడ్డళ్లు మున్నగువాటిని మున్ముందు 3 తేదీనికళవరచుకొనివ్యాపారస్థుని అక్కడినుండి వెళ్లగొట ప్రయత్నించిరి ఈకారణములవల్ల వర్తకుడు హైకోర్టులో కార్పొరేషనుమీద మాండమస్ దరఖాస్తు దాఖలుచేస్తూ కార్పొరేషను వారు తన వ్యాపారవిషయములో అడ్డు తగులకుండా నుండునట్లు ఇంజక్షను ఉత్తరువు యివ్వవలెననికోరెను ఆస్థలములో నిటీవనరు వ్యాపారం చేయని మరుసటిమీద అతనిని వెడలగొట్టుటకు గాని కట్టెలు అక్కడ నిలవయుంచే విషయమునగాని కార్పొరేషనువారెట్టి దర్యాప్తు కానకుండునట్లు నిషేధించుచూ న్యా॥ సోమసుందరం గారు మధ్యంతర ఉత్తరువుచేసిరి కేసు విచారణ 12 వ తేదీకి వాయిదాపడెను

నాటకకళోద్ధరణ సంఘం

నాటకకళోద్ధరణ సంఘంవారు యీ దిగువరీతి సంచారంచేసి నాట్యం సేకరించుదురు బళ్లారి సెప్టెంబరు 13 కర్నూలు 14, 15, అనంతపురం 16, చిత్తూరు 17, కడప 18, 19, నెల్లూరు 20, 21 తేదీలు

జమీందార్లకు పరిహారము

మంత్రివర్గ నిర్ణయం

చెన్నపట్నం సెప్టెంబరు 7 మద్రాసు మంత్రివర్గంవారు నేడు ప్రధాని కుమారస్వామిరాజాగారి అధ్యక్షతను సమావేశమైనపుడు రాష్ట్రప్రభుత్వమువారికి కేంద్రప్రభుత్వమునకు కాంగ్రెసు అధిష్ఠానవర్గమునకు జర్గిన ఉత్తర ప్రత్యుత్తరములలోని అంశములు మంత్రివర్గమునకు నివేదింపబడెనని తెలియుచున్నది జమీందార్ల పరిహారము సందర్భమున సర్వే సెటిల్మెంటు పూర్తియైనగాని ఏమీ ఇచ్చుటకు వీలులేదనియు ఈ లోపల తగ్గింపబడినశిస్తు ఆదాయంలో 100 కి 25 చొ॥న జమీందార్లకు ఇవ్వబడుననియు, చిరకు ఇచ్చే పరిహారములో ఇదిచేరదనియు తెలియుచున్నది

సర్వే సెటిల్మెంటు జర్గుటకు 8 ఏండ్లు పట్టునని అంచనా వేయుచున్నారు ఈ లోపల జమీందార్లకు పరిహారం ఇవ్వవలసి ఉన్నట్లయితే అది రాష్ట్రశాసన సభ శాసనముద్వారా ఇచ్చుటకు ఏర్పాటైనదని తెలియుచున్నది

చిన్న జమీందార్లకు ఏకమొత్తంగా పరిహారం ఒకేసారి ఇచ్చుటకు వీలులేదనియు, చట్టం అందుకు అభ్యంతరముగా ఉన్నదనియు, సర్వే సెటిల్మెంటు అయినగాని పూర్తి తీర్మానముగా పరిహారము ఏ జమీందారుకూ ముట్టచెప్పుటకు వీలులేదనియు తెలియుచున్నది

కొబ్బిలిరాజాగారు తమకు పరిహారం ముట్టచెప్పకుండా ఎస్టేటులు 6వ తేదీన కలెక్టరు తీసుకున్నందుకు ప్రధాని కుమారస్వామిరాజా గారికి అసమ్మతిలేఖ వ్రాయుచూ జమీందారీని కలెక్టరుకు వశము చేసెనని తెలియుచున్నది

పీఠకసు బాకీలు

ఎస్టేటు యజమానులు బాకీయున్న పీఠకసు, లేక జోడి, లేక సెస్సు మొత్తములు వెల్లించుటకు 1949 సెప్టెంబరు 30 రకు యిచ్చిన వాయిదా గడువు (4-7-49 జి ఒ)1856 ఫసిలీ బాకీలకుకూడా వర్తించునని ప్రభుత్వంవారు తెల్పుచున్నారు

కేంద్ర వాణిజ్యమంత్రి రాక

భారత వాణిజ్యమంత్రి కె సి నియోగిగారు 14 వ తేదీ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి 16 కు మద్రాసు కు వచ్చెదరు 17 నుంచి 20 వరకు దక్షిణాది కూనూరు మున్నగు తేయాకుపంట ప్రాంతముల పర్యటించి 21 ఉదయానికి మద్రాసు వచ్చెదరు 21 సాయంత్రం 4 గంటలకు మద్రాసు మంత్రులను మంత్రివర్గ మందిరమున కలసుకొని 22 ఢిల్లీ వెళ్లిపోయెదరు

మద్రాసుకు సైకిల్ ఫ్యాక్టరీ

చెన్నపట్నం, సెప్టెంబరు 7 మద్రాసు ప్రభుత్వ డెవలప్‌మెంట్ సబ్‌కమిటీవారు నేడు సమావేశమై మద్రాసు సమీపమున మురుగప్పచెట్టిగారితో కలసి హెర్కులిస్ సైకిల్ కంపెనీవారు రూ 30 లక్షల పెట్టుబడితో ఒక సైకిల్ ఫ్యాక్టరీ పెట్టుటకు అంగీకరించిరి పాలకు లక్ష సైకిళ్లు ఇక్కడ తయారుకాగలవు

కృతిసమర్పణము

ప్రధాని శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారికి జయపురసంస్థాన గౌరవ స్థానకవులను శ్రీ పండిత సత్యనారాయణ రాజుగారిచే హరిజనదేవాలయ ప్రవేశము నగూర్చి వ్రాయబడిన 'ఆరాధన' అనే కావ్యము 17-9-49వ తేదీని విజయవాడలో కవిరాజుగారిచే ప్రధానిగారికి అంకితమివ్వబడుతుంది

జనరల్ ఆస్పత్రి డీన్

మదరాసు జనరలు ఆస్పత్రికి డీన్ అధికారిని నియమించుటకు ప్రభుత్వ ఆర్థిక స్థాయి సంఘంవారు నిశ్చయించిరి

ఈతనే ఆస్పత్రి సూపరింటెండెంటుగను, మెడికలు కాలేజి ప్రిన్సిపాలుగను ఉండును ప్రయివేటు ప్రాక్టీసు చేయవీలుండగు ఈ రెండుపదవులు వేరువేరు వ్యక్తుల కొప్పగించుటకే కొన్నిచిక్కులున్నవని ఆర్ ఎం ఒ హత్యకేసు సందర్భమున తెలిసినందున, యీ నిర్ణయం చేసిరి

బిరుదులు

బ్రిటిషు ప్రభుత్వంవారు యిచ్చిన బిరుదులు (మిలిటరి వారివి తప్ప) ప్రభుత్వ డాక్యుమెంటులలో పేర్కొనుముందు ఉదహరింపవలసరంలేదని మదరాసు ప్రభుత్వంవారు ప్రకటించిరి బిరుదులు వాడకము చేయవలసరంలేదుగాని, ఉపయోగించరాదనిమాత్రం ఇండియా ప్రభుత్వంవారు చెప్పియుండిరి

ప్రాంతీయభాషలో పరిపాలన

తూ॥ గోదావరిజిల్లా, తిరుచునాపలి జిల్లాలలో ప్రభుత్వ వ్యవహారాలు ప్రాంతీయ భాషలో జరుపుట ఒక ఏడాది అమలు జరిగినదనియు, ఒక విధంగానుండి కనుక, ఇంకొక ఏడాదివరకు గూడ అట్లు జరగాలని నిశ్చయించితిమనియు మదరాసు ప్రధాని పత్రికా ప్రతినిధులకు తెలిపిరి

మేయరు స్థానం

మదరాసు సెప్టెంబర్ 7 మదరాసు మేయరుకి రాజాజీ హాలులో అష్టాన కవుల సన్మానం దర్బారువంగు 26 వ వరసలో నొకస్థాన మిచ్చుటను నిరసించుచు, ప్రధాని ప్రధాన న్యాయమూర్తి తరువాత స్థానం పబ్లికు సభ లన్నింట మేయరుకి ఒసంగునట్లు హోదాక్రమ పట్టికను సవరించవలసినదిగా కోరుచు కార్పొరేషను కౌన్సిలులో నిన్న తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడెను పలువురు సభ్యులు తీర్మానమును బలపరచుచు, మేయరుని గౌరవించుట పురజనులందరి గౌరవించుట యగునని

కె వెంకటస్వామి నాయుడు గారు, నగరానికి సంబంధించిన సభలలో మేయరుకి అగ్రస్థానము యిచ్చే ఆచారమున్నదనియు, సాహిత్య సభయందు సాహిత్యంతో సంబంధం వున్న వారికి ముందు స్థానము లొసంగ బడినందున కియరాదనియు చెప్పిరి ఎటువంటి సభయినా మేయరుకి మంత్రులకు తరువాత స్థాన మొసంగవలెనని డా॥ యు కృష్ణారావు గారనిరి

కార్పొరేషను సంఘసభలో మాంబళం అభివృద్ధి స్కీము చర్చ వాయిదా పడెను. స్కీము మంజూరు చేయవలెనని ఒకరు ప్రతిపాదించగా, వెంకటస్వామి నాయుడుగారు సాయి దాటేయమని ప్రతిపాదించిరి 20 సంలల నుండి యీ స్కీము యిప్పే ఉన్నది త్వరలో అమలు జరుపకున్న కార్పొరేషను హక్కులు పోవునని కమిషనరుగారు తెలిపిరి వాయిదా ప్రతిపాదనలో ఎప్పటికో తెలుపలేదు గనుక సక్రమంకాదని చంగల్వరాయనుగారు రనిరి మేయరది సక్రమమేయని నిర్ణయించి, తరువాత వాయిదా ప్రతిపాదన ఓటునకు పెట్టగా 27 మంది అనుకూలంగా 27 మంది ప్రతికూలంగా ఓటు చేయుచుండగా, మేయరు తన ఓటు అనుకూలంగా నిచ్చి చర్చ వాయిదా వేసెను

ప్రతిపాదికి పేరు డివిజను నంబరు తెలుపు ఇనామేలు బోర్డులకు రూ 25000 మంజూరు చేయబడెను

డి డి టి ఉపచారం

రూ 5 లకు 1000 చ॥ అడుగులమేర డి డి టి మందుచిల్కారుతో జల్లించి దామల నివారణ సహాయం, ప్రతి ఆఫీసు లేక యింటివారికి, చేయుటకు తీర్మానించబడెను

గుమాస్తాల సమ్మె

ప్రభుత్వోద్యోగులలో నాసుగజీతెడు ఆఫీసరుల సమ్మె సమయమున పనిచేసిన వారికి అడ్వాన్సు ఇంక్రిమెంటులు ఇవ్వాలనే విషయం ఇంకా ప్రభుత్వంవారు తీర్మానించలేదనియు, సమ్మెచేయక పని చేసినవారె వలదన్న బాగుండునుకాని, సమ్మె చేసినవారు యితరుల కివ్వరాదనడం సరిగలేదనియు ప్రధాని తెలిపెను

హిందీ సంఖ్యల వివాదం

"దేశహితము వారను, మనం హిందూస్తానీ జాతీయ భాషగ అంగీకరింపక తప్పదు కాని, ఉత్తరాదివారు అన్నిమార్పులు మనమీద రుద్దుదామనుకుంటే, ద్రావిడస్తానునుంటి ప్రత్యేక భావాలను పెంపొందించేవారగుదురు అని గౌ॥ సి సంజీవరెడ్డిగారు నిన్న సాయంకాలం మైలాపూరు ఫర్కా హిందూస్తానీ సమితియందు (ఐ ఎం ఎం ఎ నూతన తరగతుల ప్రారంభోత్సవం జరుగుచు నుడివిరి హిందీ సంఖ్యల విషయమై దాక్షిణాత్యులకు అనుకూలమైన నిర్ణయం జరుగునని ఆశించుచున్నానని మంత్రిగారనిరి హిందీ దేవనాగరి సంఖ్యలే వాడాలని కోరించుట తప్పని ఆర్ డి మిశ్రగారు (హిం ప్రచారసభ సహాయ కార్యదర్శి) నుడివిరి

వ్యవసాయపు పంపుసెట్టుల అద్దెలు

అక్టోబరు 1 నుండి రయితులకు అద్దెకిచ్చు పంపుసెట్టుల అద్దెలు యీ దిగువ రీతిగా నుండును — పెట్రోలు పంపులు రోజుకి రూ 1, సెలకు రూ 20 ఆయిలు ఇంజను పంపులు, 8 హెచ్ ప దినానికి రూ 3, 16, 18 హెచ్ ప —రూ 4 దినానికి

విడుదల

శ్రీ కేసులగెడ్డ యేసుపాదంగారు (పగోదావరి కమ్యూనిస్టు) విడుదల చేయబడాడు

రైల్వే సమ్మె వెదరింపు సందర్భమున నిర్బంధింపబడిన వి ఫెర్నాండెజు గారు (అనంతపురం జిల్లా) విడుదల చేయబడెను

వివాహం

గుడివాడ, సెప్టెం 8 స్థానిక న్యాయవాదులలో ప్రముఖుడు శ్రీ ప్రతివాది భయంకర అన్నంగ్రాచారిగారి ప్రథమ పుత్రుడు శ్రీనివాసాచారికి మద్రాసు అడ్వకేట్ శ్రీ పెరుంబుదూరు కందాడై రామానుజాచార్యులుగారి ద్వితీయపుత్రిక విజయలక్ష్మికి మొన్న మద్రాసులో వివాహమయ్యెను దివాన్ బహద్దర్ వి భాష్యమయ్యంగారు, ఇత్యాది ప్రముఖులు వధూవరుల శాశీర్వదించిరి

కొత్త బియ్యపుమిల్లుల స్థాపనపై నిషేధం

మద్రాసుప్రభుత్వ తీర్మానం

చెన్నపట్నం, సెప్టెంబరు 7 చెన్న రాష్ట్రంలో దంపుడుబియ్యం ప్రోత్సహించటానికిగాను రాష్ట్రంలో కొత్తమిల్లులను పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వంవారు శాసనంద్వారా గాక, ఇతరవిధాలుగా అనుమతి నిరాకరించుటకు నేడు కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను జరిగిన మద్రాసు మంత్రివర్గసభలో మంత్రివర్గంవారు తీర్మానించిరి

మిల్లులు పెట్టడానికి అనుమతి కోరినపుడు జిల్లాబోర్డు అధ్యక్షులు, ఇతర అధికారులు అనుమతినివ్వకుండా ప్రభుత్వము కట్టుదిట్టములు చేయదలచినదని తెలియుచున్నది

గుర్రప్పందెముల బిల్లు

మద్రాసు ప్రభుత్వానికి భారతప్రధాని లేఖ

చెన్నపట్నం, సెప్టెంబరు 7 గుర్రప్పందెముల బిల్లుసందర్భమున ప్రస్తుతము బిల్లు వాయిదావేసి, రెవెన్యూను నష్టపోకుండా చేసుకోవలసినదిగా భారతప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు మద్రాసు ప్రధానికి వ్రాసిరనియు, దానికై ఒక ఏడాదివరకు ఈ బిల్లును వాయిదావేయుచూ ఒక ప్రతిపాదనను రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ ఎదుట ప్రధాని ఉంచెదరనియు తెలియుచున్నది

బస్సు ఇనస్పెక్టరు-పోలీసు భేటీ

మదరాసు, సెప్టెంబరు 7 నేడుదయం నుంగంబాక్కంనుండి ఒక మఫ్టీ పోలీసు కానిస్టేబులు బస్సులో నెక్కి ఎమ్మూరులో దిగిపోతూ ఉండగా, బస్సు ఇనస్పెక్టరు ఎదిరించి, టిక్కెటు లేకుండా ఎక్కినందుకు సవాలుచేసి, గవర్నమెంటు ట్రాన్సుపోర్టు ఆఫీసుకి తీసుకపోయి, కొట్టినట్లు తిరువాత ఫిరాదుబజారు పోలీసు స్టేషనులో ఒప్పగించెనట ఆ కానిస్టేబులు కోర్టు పనిమీద పోతున్నందున వానిని నిరోధించి కొట్టినందుకు బస్సు ఇనస్పెక్టరుపై పోలీసువారు కేసు పెట్టిరి

రోడ్డు ట్రాన్సుపోర్టు ఆఫీసులు

ఇదివరకున్న రాజమండ్రి కడప కాకినాడలూరులో నొక రోడ్డు ట్రాన్సుపోర్టు ఆఫీసు స్థాపించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి నెల్లూరు ఆఫీసుక్రింద నెల్లూరు, చిత్తూరు, కృష్ణ గుంటూరు జిల్లాలు చేరును

బస్సులకు పెట్రోలు కోత

ప్రభుత్వ కార్యదర్శి యిట్లు ప్రకటించుచున్నారు —

అద్దె బస్సులకు పెట్రోలు సప్లయి అక్టోబరు 1 నుండి ¼ వంతు తగ్గించబడును ఎక్కువ బస్సులు గలవారు కొన్ని బస్సులను బొగ్గులేక డీసెలు బస్సులుగా మార్చుకుంటే, అట్టి పనికి ప్రోత్సాహంగా నుండుటకై మిగిలిన బస్సులకు పెట్రోలు కోత యుండదు

ఉదాహరణ — (1) ఒకనికి 4 బస్సులుంటే సెప్టెంబరుతో 4 × 100=400 గాలనలు యిస్తున్నారు అక్టోబరులో అతనికి 4 × 75/100=300 గాలనులే ఒసంగబడును అందొక బస్సు బొగ్గు బస్సుగా మార్చుకొన్నచో మిగతా మూడింటికి 800, రెండు మార్చినచో మిగతా రెండింటికి 200 గాలనులు ఒసంగబడును అట్లే ఎక్కువ బస్సు లున్నవారికి, మార్చిన బస్సుల సంఖ్యనుబట్టి మిగిలిన బస్సులకోటా ఎక్కువ లభించగలదు

హరిజనులకు ఉచితవిద్య

ఎలిమెంటరీ హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలన్నింటియందు 1949 50 నుండి 10 సంలల వరకు హరిజన విద్యార్థులకు ఉచితంగా విద్య నేర్పాలని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి ప్రయివేటు స్కూళ్ళకుగూడ యిది వర్తించును 1 నుండి 8 తరగతులలో ఒకయేడుపోయినా రెండోయేడాదికూడ యీ సదుపాయము ఉండును

హరిజనులకు అడవికంట్రాక్టులు

అడవిమాపుల అమ్మకం వేలంపాటపై జరిగినచో అటవినుండి పనిచేయుచున్న హరిజనులు పోటీచేయజాలక కంట్రాక్టులు పొందలేకున్నారని తెలుపబడినందున ప్రతి అడవిలోను కొంతభాగం ప్రత్యేకించి, గత ఐదేండ్లలో ఆ భాగంయొక్క సగటు రాబడికేగాక, అదటే హరిజనులకు గుత్తయివ్వవచ్చునని మదరాసు ప్రభుత్వవారు ఉత్తరువుచేసిరి కాని ఆ హరిజనులు సహకారసంఘముగనేర్పడి గుత్తతీసుకోవలెను ప్రక్కభాగం రాబడి పెరిగినచో యీ భాగానికిగూడ గుత్తమొత్తం ఐదేండ్లమధ్య కాలంలోనే పెంచవచ్చును

రేడియో ప్రోగ్రాములు

సెప్టెంబరు 10-వ తేదీ శనివారం

మద్రాసు (ఎ) ఉ 7-30 చంద్రా సంపత్ పాట, 8 30 మద్రాసు (ఎ) వలె మ 4 ఎల్లల కార్యక్రమము ఆంగ్లమున సా 5 30 ఆర్ కామూదేవి, వీణ 6 20 కె ఎస్ చంద్రశేఖరయ్య, 7 ఎ జార్జి క్లారినెట్, 7-30 రికార్డులు 7-45 ఎన్ సి వసంతకోకిలం గాత్రం ఆర్ ఎస్ గోపాలకృష్ణన్ ఫిడేలు, కల్పాతి ఎ రామనాథన్ మృదంగం టి ఎస్ విశ్వనాథ అయ్యర్ ఘటం, 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 మద్రాసు (బి) వలె 10 పాశ్చాత్య సంగీత రికార్డులు

మద్రాసు (బి) ఉ 7 15 తంజావూరు లక్ష్మీనారాయణ అయ్యర్ రికార్డులు 8-30 బాలానందం నిర్వహణ న్యాయపతి కామేశ్వరి మ 1 మహిళామండలి స్వప్నజగతిలో రజనిగేయం, మాతృత్వము, వ్యాయామము, ప్రసంగం అష్టపది మహిళాలోకం 4 మద్రాసు (ఎ) వలె సా 5 30 మద్రాసు (ఎ) వలె 6-20 రికార్డులు 6 30 గ్రామస్థుల కార్యక్రమం గ్రామ జీవనము పౌర బాధ్యతలు, బాలురవిధులు చర్చ నిర్వహణ శ్రీనివాసుని రాజగోపాలరావు రాళ్ళపల్లి వారి గేయం వ్యాఖ్యానము విశేషాలేమిటి, ప్రకటనలు ధరలు, వాతావరణ వివరాలు వివిధ దేశాలలో నైతు జీవితము రష్యాలో ప్రసంగం కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, అంధియ హరి, మీరాభజన్, 7 45 మద్రాసు (ఎ) వలె 9 30 రాధ జయలక్ష్మి రికార్డులు 9-45 కె వి నారాయణ ఆర్కెస్ట్రా 10 శాస్త్రీయ సంగీతరికార్డులు

విజయవాడ ఉ 7-15 ఎ జయవంతి దేవి రికార్డులు 7-30 పి లక్ష్మణరావు వేణువు 8-15 శ్రోతలు కోరినరికార్డులు 8-30 పి హెచ్ కృష్ణమూర్తి మ 4 బొమ్మరిల్లు పరుసువారి తపాలసంచి బేళాశోళము చికాశోళము నాటిక రాజస్థాన్ కథావళి చిలుకపలుకులు అవి యివి సెలవు సా 5-30 ఎ లక్ష్మణరావు వేణువు 6-20 పంకజమల్లిక్ రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుండి) 7 30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 మద్రాసువలె 9-15 ఆంధ్ర దేశపు జానపదగేయాలు సంపాదన దర్శన గుడిపూడి ఇందుమతీ దేవి 9-30 డి కె పట్టమ్మాళ్ రికార్డులు

హైద్రాబాద్ ఉ 7-30 కమలాబాయ్ ఖయాల్ బైరవ్ 7-45 తాదుక్ హుస్సేన్ దాద్రా 8-20 ఎం సీతారామాను జావారి కర్నాటక సంగీతం 9-15 అబ్దుల్ అజీజ్ ఘజల్ గీత్ సా 5 కమలాబాయ్ భావగీత్ 5-10 అబ్దుల్ అజీజ్ దాద్రా గీత్ 5-25 తాదుక్ హుస్సేన్ తుమ్రీ ఘజల్ 5-40 కమలాబాయ్ ఖయాల్ పుణ్యా 6 30 గ్రామస్థుల కార్యక్రమం, పురాణం భజన గోష్ఠి అధికాహారోత్పత్తి (6) వివిధ రకాల పంటలు పండించడం బి రామచంద్రారెడ్డి ప్రసంగం ఎస్ డి దుర్గాభవలం జానపదగేయాలు విశేషాలు 7-55 అబ్దుల్ అజీజ్ గీత్ 8-45 జయలక్ష్మి కర్నాటక సంగీతం 9-15 కమలాబాయ్ భావగీత్ 9 30 తాదుక్ హుస్సేన్ దాద్రా 10 5 అబ్దుల్ అజీజ్ ఘజల్ 10-20 కమలాబాయ్ ఖయాల్ మూల్ కాస్ 10 45 తాదుక్ హుస్సేన్ తుమ్రీ ఘజల్

నా రాజీనామా మాట అబద్ధం

వదంతులను ఖండిస్తూ కిద్వాయ్ ప్రకటన

బొంబాయి సెప్టెంబరు 8 కేంద్ర ప్రభుత్వం నుంచియైనా లేక, యు పి కాంగ్రెస్ కమిటీనుంచియైనా, రఫీ అహమ్మద్ కిద్వాయ్ రాజీనామా యివ్వవచ్చునని వ్యాపించిన వదంతులను కిద్వాయ్ ఖండించారు

"కేంద్ర ప్రభుత్వంనుంచిగాని, యు పి కాంగ్రెస్ కమిటీ నుంచిగాని నేనెందుకు రాజీనామా యివ్వవలెను? అలాంటి ఉద్దేశ్యం నాకెన్నడూ లేదు" అని కిద్వాయ్ పత్రికా విలేఖరులతో అన్నారు

"నేను మంత్రాదిపూర్వకంగా పర్దార్‌ను చూడడానికి వచ్చాను మేమిరువురమూ యు ఎ కాంగ్రెస్ వ్యవహారాలను చర్చించలేదు దేశంలోఉన్న మామూలు పరిస్థితులను మాత్రం చర్చించామని అన్నారు

మదరాసు మార్కెట్టు

మదరాసు, సెప్టెంబరు 9

బంగారు - వెండి

(ముగింపుధర - పాయం 6-30 కంలకు)

సవరన్ చిల్లరధర (అమ్మకపు పన్నుతో సహా)	75-4-0
పెట్లా బంగారు	114 0-0
నూప బంగారు	111-12-0
వెండి 100 తులాలు	181-0-0
వెండి ఒక తులం	1-11-0

వేరుశెనగగింజలు

(581పౌనులు (ఒకటికి) మెషిన్ సరకు బజారు ధర)	184-0 0 185-0-0
వేరుశెనగనూనె బజారు ధర (ఏరకేజి)	
బిలో (3%5 ఎఫ్ ఎఫ్ ఎ)	355-0-0
టెంకాయనూనె (37 పౌన్లు గల డబ్బా) ఒకటికి	34-8-9

ఆముదం

(500 పౌన్లు) గల కాండి ఒకటికి	
మొదటిరకం రు	300-0-0 305-0-0

పంచదార

"బూరా" (25 పౌనులు)	12 0-0
పార్ కాండీ 25 పా రు	15-0-00

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 8

అక్టోబర్ 30.07/60 07 డిసెంబరు	30 05/30 06
మార్చి	30 08/30 08
మే	29 99/29 99
జూలై	29 43/29.45
అక్టోబర్	27 81/బిడ్ 27 58 అస్క్డ్
డిసెంబరు	27 40నా.

మిడ్లింగ్ పోజరు		31 37
అక్టోబర్	(గరిష్ఠధర)	30 15
	(కనిష్ఠధర)	30 01

అక్టోబరు వాయిదా ధరలు

నేటి	ప్రారంభం వెల	30 01
	నిన్న	29 84
,,	ముగింపు వెల	30 07
	నిన్న	29 99

చిత్రకోట ఉబ్బసం మందు

దీనిని 6 10 49 తేదీ పూర్తిమనాడు సేవిస్తే ఒక మోతాదుతో ఉబ్బసం పూర్తిగా వదలవుతుంది జాబులు యింగ్లీషులో వ్రాయవలెను

1 r Badr Nath Singh Shubh Chintak Karyalaya Chitrakot Dist Banda U P

శుభమైన చలువ...



ఏదంటే చలువే!

తయారుచేయువారు ఎ రంగస్వామి అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ మద్రాసు.

కావలెను

మా ముత్యం, నటో, అల్యూమిని యము గుండీలకు ఎజెంట్లుకావాలి నెలకు రు 300 వరకు సంపాదన జాబులు ఇంగ్లీషులో Bombay Button Works (A) Beat 3, Amritsar

అమ్మకము

రస్టన్సు, క్రాస్లీ, బ్లాక్ స్టోన్సు సేమనల్, లిస్టర్, డీసెల్ ఆయిల్ యింజనులు మేము సప్లయి చేయుదుము వివరములకు ఇండోలంకా ట్రేడర్సు, 38, లింగచెట్టి వీధి, మదరాసు-1

నోటీసు

పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922 (అక్టు V ఆఫ్ 1923)

ఇందు మూలమున తెలియపరచునదేమనగా, గుంటూరు వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, మద్రాసు, మేసేజింగ్ ఏజంట్లయిన మెసర్సు కే ఎన్ రావు అండ్ కంపెనీవారు, రిఫైను చేయబడిన వేరుశనగనూనె, వాషింగ్ సబ్బులు, సాప్టు సబ్బులు, తయారుచేయు తమ ఫ్యాక్టరీ గుంటూరులో పని చేయుటకుగాను రు 1,50,000/-ల ఋణము కోరుచు సదరు కంపెనీ తరఫున, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయచట్టము 1922 (అక్టు V ఆఫ్ 1923) క్రింద మద్రాసు గవర్నమెంటుకు దరఖాస్తు పెట్టుకొనియున్నారు సదరు సహాయము మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల వారు, హాజరయి ఆక్షేపణ తెలుపగోరుచున్నామని తమ ఉద్దేశ్యమును తెలుపుచు ఒక నోటీసును మద్రాసులోని, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు పంపవలసినదిగా కోరబడుచున్నారు. సదరు నోటీసులో తమ పేరు, అడ్రెసు, వృత్తి, తమ ఆక్షేపణకు గల కారణముయొక్క సంగ్రహమైన స్టేటుమెంటు తెలుపవలెను అట్టి నోటీసు, ఈ నోటీసు ప్రకటింపబడిన తేదీనుండి ముప్పయిరోజుల లోపల మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు చేరవలెను ఏవైనా ఆక్షేపణ లున్నయెడల, మద్రాసు, చేపాక్, బెల్సు రోడ్డునందలి ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుగారిచే దరిమిలా నోటిఫైచేయబడు తేదీన విచారింపబడును

ఇండస్ట్రీస్ & కామర్సు డైరెక్టరు, మద్రాసు.

ప్రకటన

బెంగాల్ నాగపూర్ రైల్వే

సీజన్ టిక్కెట్ల మీద సవరణ చేయబడిన డిపాజిట్ల స్కేలు

1949 అక్టోబరు 1 వ తేది నుండి ఏ తరగతులకైనను, సీజన్ టిక్కెట్ల మీద సవరింపబడిన డిపాజిట్ల స్కేలు దిగువ తెలుపబడినది

సీజన్ టిక్కెట్లు వసూలుచేయబడు చార్జీ	డిపాజిటు మొత్తం
రు 20/-ల వరకు	రు 2
రు 20 పైన రు 30 ల లోపు	3
రు 30/-ల పైన రు 40/-ల లోపు	4
రు 40/-ల పైన రు 50/-ల లోపు	5

ఆ మేరదారి ప్రతి పదిహేనాయల చార్జికగాని దానిలో భాగమునకుగాని రు 1/-యవంతున హెచ్చుచుండును

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

భుక్తాయాసమా?

భోజనానంతరం మీరు పడేబాధ జ్ఞప్తికి వచ్చి కడుపులింగా భోజనం చేయలేకున్నారా? ఐతే ఈ చిన్నపని చేయండి ఒక మోతాదు బిస్మాగ్ (బైసురేటెడ్ మెగ్నీషియా) యీ సారి మీ భోజనం తర్వాత సేవించండి ఇక్కట్లు నొప్పి, ఆయాసము అలసట ప్రారంభమే కావు! అది పొట్టచుట్టూ మంటగాను, మంచిభోజనాన్ని వేడినిప్పులుగానూ చేసే దుష్టమైన అధికామ్లముపై వ్యతిరేకముగ పనిచేయుటవల్ల, మీరు పదేపదే బాధామయుక్తిని బిస్మాగ్ ఇస్తుంది ఈనాడే బిస్మాగ్ సంపాదించండి ఇప్పటినుండే మీ కిష్టమైనది సేవించండి! మీకు కావలసినది బిస్మాగ్

BISMAG

పొడరుగాను బిళ్లలుగాను, అందరు కెమిస్టుల వద్దను స్టోరుల లోను దొరకును.

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు జాఫ్రే మానర్సు & కో, లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసు

గవర్నెస్ అవ్వసెగలకు గంటలలోగుణము ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి.

చైనా దక్షిణ సరిహద్దులో నున్న ప్రభుత్వ సేనల విషమ పరిస్థితి

ఫ్రెంచి-ఇండోచైనాకుపారిపోవడానికి ప్రయత్నం: సరిహద్దునుండి ఫ్రెంచిసేనల ఉపసంహారం?

సైగాను, సెప్టెంబరు 7 చైనాదక్షిణ సరిహద్దులోనున్న యూనాను పరగణా గవర్నరు చైనాజాతీయ ప్రభుత్వమును ప్రతిఘటించినందున అచటిచైనాప్రభుత్వ సేనలు ఆటుసముద్రతీరము వైపునకు పారిపోవలెను లేదా లాంకింగు సరిహద్దును దాటి ఇండోచైనాలోనికి పారిపోవలెను సముద్రతీరమునకుపోయి ఆనాటినుండి నావలెక్కిపోవలెనంటే వెనుక డన్కిర్కునుండి పారిపోయత్నించిన విత్రమండలిసేనలు జర్మనులచే సంహరింపబడినట్లనును. అందువల్ల చైనాప్రభుత్వసేనలు ఫ్రెంచి ఇండోచైనాలోనికి చొచ్చుకొనిరాగలవు. కమ్యూనిస్టుల ధాటికి నిలువలేక పారిపోయవచ్చెడి చైనాజాతీయ ప్రభుత్వసేనలు రానిచ్చునిమిత్తమై సరిహద్దులలోనున్న ఫ్రెంచిసేనలు ఆనాటినుండి ఉపసంహరింపబడవచ్చును సరిహద్దులోనున్న ఫ్రెంచిసేనలు 30 వేలు మొదలు 50 వేలవరకు కలవు చైనాప్రభుత్వసేన 30 వేలవరకు కలదు ఈసేనను నలువైపుల ఆరికట్టుటకై క్వాంగ్సీ రాష్ట్రములోన క్వాంగుటంగ రాష్ట్రములోను కమ్యూనిస్టులు ప్రయత్నించుచున్నారు ఫ్రెంచి ఇండోచైనా సరిహద్దులనుండి ఫ్రెంచి సేనలు తొలగింపబడినయెడల వియాట్నాంలో నితిరుగుబాటు దార్లబలము మరింత ప్రబలము కాగలదని ఇచటి వ్యవహార పరిశీలకులగు ఫ్రెంచి ప్రముఖులు చెప్పుచున్నారు.

యూనాను పరగణా ముఖ్యనగరమైన పున్మింగునుండి సైగానుకు పోవుచుండెడి ఫ్రెంచి రహదారి విమానము మామూలు ప్రకారముగానే రేపుకూడా బయలుదేరిపోవును వియట్‌మిన్ స్వాతంత్ర్యసేనలు గత శుక్రవారమునాడు కౌయోచుంగు - లాంగ్సనురోడ్డు మీదనున్న హానోయి నగరమునకు యీశాన్యంగా 25 మైళ్ళ దూరములో ఉన్న ఘాట్‌కే వద్ద ఫ్రెంచి మిలిటరిలారీల శ్రేణిపై దండెత్తిరని యిచటి ఫ్రెంచి పరిశీలకులు నేడు ప్రకటించిరి ఈ దాడిలో ఫ్రెంచివారి తరఫున 12 మంది మరణించిరి 24 మంది గాయపడిరి 18 మంది కన్పించుటలేదు 55 లారీలు ధ్వంసం చేయబడెను క్రొత్త ఫ్రెంచి సేనలు అచటకు వెంటనే పంపబడెను దాడిచేసిన వియట్‌మిన్ స్వతంత్రప్రభుత్వ సేనలు తరిమివేయబడెను ఉత్తర వియట్నాంలో జరిగిన దాడులన్నింటిలోకెల్ల ఇది చాలా దారుణమైనదని ఫ్రెంచివర్గములవారు చెప్పుచున్నారు

జనరల్ లూహాన్ చెంగ్‌కైషెక్‌తో రాజీపడతాడా?

హాంకాంగు, సెప్టెంబరు 7 కున్మింగులో తిరుగుబాటు సాధించిన యూనాను రాష్ట్రగవర్నరు ఆకస్మికంగా చుంకింగు పోవడాన్నిబట్టి ఆయన చంగ్‌కైషేక్‌తో రాజీపడవచ్చునని జాతీయచైనా తాత్కాలికాధ్యక్షుడైన లీసుంగ్ జెన్ సన్నిహితులు నేడు అన్నారు

చంగ్‌కైషేక్ లూహానుతో శాశ్వత ఒడంబడిక సాధించలేకపోయినా ప్రతిష్ఠంభన వెంటనే కలగకుండా చూడవచ్చునని, లూహాన్ తన రాష్ట్రం వెంటనే స్వతంత్రం కావాలని పట్టుబట్టక పోవచ్చునని వీరన్నారు జనరలు లూహాన్ ఇటు జాతీయ వాదులతోనూ, అటు కమ్యూనిస్టులతోనూ కలవకుండా తన రాష్ట్రాన్ని తటస్థంగా ఉంచవచ్చునట

1945లో తనకు యూనాను గవర్నరు పదవి ఇప్పించిన చంగ్‌కైషేకును కలం డానికిగత రాత్రి లూహాన్ చుకింగు వెళ్ళడం ప్రభుత్వవర్గాలకు ఆశ్చర్యం కలిగించింది కాంటనులో వివరాలు సరిగా తెలియడంలేదు

జాతీయప్రభుత్వ ప్రధాని యెన్సీషాన్ కూడా ఆకస్మికంగా చంగ్‌కైషేక్‌ను చూడడానికి చుంకింగు బయలుదేరాడు కున్మింగు ఉదంతం గురించి మాట్లాడడానికి కావచ్చు.

కాంటను చేరుతున్న విదేశీప్రయాణీకులు చెప్పేదానినిబట్టి, యూనానులోని విద్యార్థులూ, ప్రొఫెసర్లూ గట్టి కమ్యూనిస్టువర్గంగా ఏర్పడి ప్రబోధం సాగించడంచేత ఆ రాష్ట్రంలో కొన్ని మాసాలుగా జాతీయప్రభుత్వంపై విద్వేషం ప్రజ్వరిల్లుతున్నది

కున్మింగులో శాంతి

నిన్న కున్మింగునుంచి విమానాలలో బయలుదేరి నేడు హాంకాంగు చేరిన అమెరికను విమానరేలు, కున్మింగు అతి ప్రశాంతంగా ఉన్నదని స్కాటు కుర్రవాళ్లు విమానాయత్రియం దగ్గరికి పచ్చి తమను సాగనంపారనీ తెలిపారు.

జనరలు లూహాను పదిహేను రోజుల క్రిందటి నుండి కున్మింగు పట్టణంలోనూ, పరిసరాలలోనూ తన సైన్యాలను సంఘటిత పరుస్తున్నాడనీ, కాలక్రమాన ఆయన ఓడిపోతున్న జాతీయప్రభుత్వంతో తెగతెంపులు చేసుకొంటాడనీ ఒక ప్రయాణీకుడన్నాడు

కాంటనుపై ఒత్తిడి

కమ్యూనిస్టులు రైల్వేమీద పెద్ద ఎత్తునదాడి చేసి కాంటనుపై ఒత్తిడి చేయవచ్చును కాంటనుకు ఈశాన్యంగా 80 మైళ్ళదూరాన లూంగ్మెన్‌వద్ద అనేక వేల కమ్యూనిస్టు గెరిల్లాలు కూడిఉన్నారు

కాంటనుకు తూర్పున 110 మైళ్ళలో గల హూయువానుపై గెరిల్లాలు తీవ్రమైన దాడి సాగించినట్లు చైనానుండి నేడు ఒక వార్త వచ్చింది

"బ్రిటను ఆర్థికాభివృద్ధి డాలరు ఎగుమతులపై ఆధారపడివున్నది"

ట్రేడు యూనియను కాంగ్రెసులో బ్రిటిషు ప్రధాని సంభాషణ

బ్రిడ్లింగ్టన్, యార్కుషైర్, సెప్టెంబరు 7: రాగల ఎన్నికలలో లేబరుయూనియను సభ్యులు లేబరుపక్షానికి నోట్లివ్వాలని బ్రిటిషు ప్రధాని క్లిమెంట్ అట్లీ చేసిన విజ్ఞాపనను 80 లక్షుల కార్మికులకు ప్రాతినిధ్యం వహించే ట్రేడు యూనియను కాంగ్రెసు నేడు బలపరిచింది రాగల వేసవిలో బ్రిటనులో సాధారణ ఎన్నికలు జరగనున్నవి

గత నాలుగు సంవత్సరాలకాలంలోనూ బ్రిటిషు లేబరు పార్టీవారు సాటిలేని పనిచేసి చూపారని అట్లీ చేసిన ఉద్ఘాటనకు కార్మికప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు

ప్రభుత్వానికీ, కార్మికులకూ ఎట్టి అభిప్రాయభేదా లున్నప్పటికీ ట్రేడు యూనియను కాంగ్రెసువారు ప్రభుత్వపక్షానికి పూర్తిసహకారం ఇస్తారని ఈ సమావేశం రుజువుచేసింది

అట్లీ ప్రసంగం

ప్రధానిఅట్లీ నేడు ట్రే, యూ కాంగ్రెసు సమావేశంలో ప్రసంగిస్తూ, యజమానులున్నూ, కార్మికులున్నూ కూడా కలిసి డాలరుదేశాలకు అవసరమైన వస్తువులు ఉత్పత్తి చేయడానికి సమగ్రప్రయత్నం సాగించాలని హెచ్చరించారు

ఉత్పత్తిఖర్చులు తగ్గించడంకొరకు వేతనాలు తగ్గించడం తన అభిమతం కాకపోయినప్పటికీ, వేతనాలహెచ్చింపు అనుగుణంగా ఉత్పత్తిలో అభివృద్ధి లేకపోయినట్లయితే దేశం కష్టాలలోనుండి బయటపడే అవకాశాలు చాలవరకు అడుగంటుతవని ఆయన అన్నారు.

వాషింగ్టనులో జరుగుతున్న డాలరు చర్చలలో బ్రిటిషుప్రతినిధులు అవలంబించేవైఖరిని వివరించక ప్రధానిఅట్లీ ఆ ప్రతినిధులయందు తనకుగల విశ్వాసాన్నిమాత్రం వ్యక్తపరిచారు

డాలరు, స్టెర్లింగుప్రాంతాల సమస్యను గురించి స్థూలంగా మాట్లాడుతూ ఆయన, ఈసమస్య బ్రిటనుకూ, ఉత్తర అమెరికా దేశాలకూ మాత్రమే సంబంధించినది కాదనీ, డాలరు ప్రాంతాలకూ మిగిలిన ప్రపంచానికి మధ్య ఏర్పడిన సమస్య అనీ చెప్పారు.

బ్రిటను ఆర్థిక కష్టాలకు ఉత్పత్తి అభివృద్ధి కాకపోవడం కారణం కాదని చెబుతూ, అట్లీ ప్రధాని, లేబరు ప్రభుత్వాన్ని ఖండించ దలచిన వారు తమ దేశానికి అన్యాయం చేస్తున్నారని అంతర్జాతీయ బాకీల పరిష్కార సమస్య ఏ ప్రభుత్వాని కైనా ఏర్పడి ఉండేదేనని ఈ సంగతి అన్ని దేశాలలోనూ బాగుగా తెలిసిన వారు గుర్తిస్తున్నారని అన్నారు

"నరలో పోటీ చేయగల వస్తువులు ఉత్పత్తి చేస్తేనే గాని జీవన ప్రమాణం ఉన్నతంగా ఉంచి, అందరికీ పని చూపడం సాధ్యం కాదు నాణ్యంలోనూ, నరలోనూ, డాలరు దేశాలను జయించగల వస్తువులు ఉత్పత్తికావాలి దీనికి బ్రహ్మాండమైన ప్రయత్నం జరగాలి" అని ఆయన చెప్పారు

ఇతర స్టెర్లింగు ప్రాంతాలను గురించి మాట్లాడుతూ, ఈ దేశాల విషయంలో బ్రిటనుకు ప్రత్యేక బాధ్యత ఉన్నదనీ, ప్రపంచంలో అత్యధిక ప్రాంతం పరస్పర వాణిజ్యం సాగించేటట్టున్నా, ప్రముఖ ప్రజాస్వామిక దేశాల మధ్య వాణిజ్య నిరోధం లేకుండాను చూడడం ముఖ్య సమస్య అని అట్లీ తెలిపారు

ఆయన కామన్వెల్తు గురించి మాట్లాడుతూ, గత సంవత్సరకాలంలో కామన్వెల్తు దేశాల మధ్య జరిగిన సంప్రతింపులు ఫలప్రదములైనవనీ, ఇందులో ఇండియా, పాకిస్తాను, సింహళాలు సమాన భాగస్వాములుగా కూడా పాల్గొన్నవనీ, లేబరు ప్రభుత్వంహయాములో కామన్వెల్తు దేశాల మధ్య సంప్రతింపులు జరిగినట్టుగా పూర్వం ఎన్నడూ జరగలేదనీ అన్నారు

"పోర్చుగీసువారిని గోవా నుంచి సాగనంపండి"

ఐక్యరాజ్యసమితికి గోవా కాంగ్రెసు విజ్ఞాపన

బొంబాయి, సెప్టెంబరు 8 గోవా జాతీయ కాంగ్రెసు కార్యదర్శి వామన రావుదేశాయి, ఇండియాలోని పోర్చుగీసు ప్రభుత్వాన్ని పంపివేయవలసిందని ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు గోవాలో పరిస్థితివిషమించిందనీ, ఐక్యరాజ్య సమితి జోక్యం కలిగించుకొనకపోతే ఇంకా విషమిస్తుందనీ ఈ ప్రకటనలో ఆయన తెలిపారు.

ఉత్తర అట్లాంటికు ఒడంబడికలో నంతకాలు చేసిన దేశాలు తమలో ఒకటైన పోర్చుగలు ఇండియానుండి వెళ్ళిపోయేటట్టు చూడాలని కూడా ఈయన కోరుకున్నారు

గోవా జాతీయ నాయకుల ఇండ్లను పోర్చుగీసు ప్రభుత్వంవారు సోదాచేసి అఇళ్లలోవారిని కాంగ్రెసు రాజకీయోద్యమాలజోలికి పోవద్దని గట్టిగాహెచ్చరించారట గోవాలోని సైనిక స్థావరాలన్నీ బలపరచి గోవా ప్రజలు ఆత్మవిమోచనార్థం పాటుపడకుండా అన్నికట్టుదిట్టాలూ చేస్తున్నారట. ఈ బాధలు పడలేక అనేకమంది గోవా ప్రజలు ఇండియాలోకి వచ్చేస్తున్నారట

గోవా పరిస్థితి విషమించక పూర్వమే సత్వర చర్యజరుపవలసిందని ఈప్రకటనఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది

ఢిల్లీ సెప్టెంబరు 7 నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం అక్టోబరు 8, 9 తేదీలలో లక్నోలో జరగను దేశంలోని ఆర్థిక పరిస్థితి నిరుద్యోగ సమస్య సమావేశంలో చర్చించబడును

దేశీయ వైద్యకళాశాల విద్యాబోధ

డా॥ రాజన్ వివరణ

చెన్నపట్నం, సెప్టెంబర్ 8 దేశీయ వైద్యకళాశాలలో విద్యాబోధ తెలుగు, తమిళ భాషలనుంచి ఆంగ్లమునకు మార్చుటకు కారణము ఆయా భాషలలో అగినవు పుస్తకములు, ఉపాధ్యాయులు లేనందునే నని ప్రజారోగ్యమంత్రి డా॥ రాజన్ గారు నేడు పత్రికాప్రతినిధులతో తెలిపిరి. డా॥ రాజన్‌గారు ఇట్లు చెప్పిరి ఆంగ్లభాషలో ఉన్న ఆధునిక విజ్ఞానమును, అనుభవములను, తెలుగు, తమిళ భాషల్లో చెప్పే మనుష్యులు లేరు పుస్తకాలు లేవు అవి లభించేవరకూ, ఈ ఏర్పాటు ఉండగలదు. నేను తమిళ భాషలో వ్రాసిన 'వీటువైద్యం' అనే గ్రంథాన్ని తెనుగులోకి అనువదించుకుంటామని కళాశాల అధికారులు తెలిపినారు. విద్యార్థులకు కావలసినది చదువుగాని ఏభాషలో చెబుతున్నారని కాదు ఆయా భాషల్లో సరియైన విద్య వారికి చెప్పలేక పోవుచున్నందునే ఈ ఏర్పాటు జరిగినది

అసియాదేశాలలో అమెరికావారి పత్రికా నిర్వహణ

న్యూయార్కు, సెప్టెంబరు 7 "అమెరికా ప్రజలతో వ్యాపారాది సత్సంబంధాలు" పెంపుచేయగలందులకై ఇండియా మొదలైన ఆసియాదేశాలలో గల పత్రికలను కొనడానికి అమెరికాలో ఒకసంస్థ నెలకొల్పబడిందని లియోనార్డో లిన్ అనే అమెరికను పత్రికాధిపతి నేడు ప్రకటించాడు ఈయన ఈకొత్త సంస్థలో ఉన్నాడట

లాహోరు కరాచీనుండి ఏకకాలమందే వెలువడే "సివిల్ అండ్ మిలిటరి గెజెట్" అనే ఆంగ్ల దినపత్రికను ఈసంస్థ ఇటవలకే కొనివేసిందట ఈ పత్రిక స్థాపించి 79 ఏళ్ళయింది సాధ్యమైనంత వరకు అమెరికాలో లాగే పత్రికా స్వాతంత్ర్యం పాటిస్తూ నడుపుతారట ఆసియాలో సుస్థిర ప్రభుత్వాలున్న ప్రతి దేశంలోనూ చిరకాలంగా నడిచే పత్రికలను న్యాయమైన ధరలకు కొనడానికి ఈసంస్థ ప్రయత్నిస్తున్నదట

ఒకపిల్లకు ఇద్దరుతల్లులు

డెహ్రాడూన్, సెప్టెంబరు 7 ఇక్కడి స్థానికమేజస్ట్రేటువద్ద ఇరువురు శరణార్థినులు అయిదేళ్లబాలకు నేను తల్లినంటే నేను తల్లినని ఫిర్యాదుచేశారు

మేజిస్ట్రేటుగారు మర్యాదరామన్నవలె పిల్లను రెండుగా కోయిస్తానని బెదరించక, పిల్లతల్లి ఎవరో తేల్చమని శాస్త్రనిపుణులను ఆజ్ఞాపించారు.

పోలీకలనుబట్టి శాస్త్రనిపుణు డు ఈ పిల్లతల్లి వారిలోఒకతెగా నిర్ణయించాడుగాని రక్షపరీక్షచేసి ఇది ధృవపరచవలసిందని సిఫార్సుచేశాడు

జమ్మూ ప్రజాపరిషత్ ఆందోళన

ఉపసంహరించుకున్నామని కార్యదర్శి ప్రకటన

జమ్మూ, సెప్టెంబరు 7 ఇక్కడి రెండుమూడుసాలక్రితం జమ్మూప్రజాపరిషత్ వారు సంస్థానప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక ఆందోళనను ప్రారంభించారు ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉపసంహరించుకున్నామని, పరిషత్ కార్యదర్శి అధికారరీత్యా తెలియజేశారు

కాశ్మీరు ప్రభుత్వ హోంశాఖా కార్యదర్శి ఈ విషయం తెలియజేస్తూ ఇలా అన్నారు 'ప్రస్తుతపరిస్థితులలో నేవిధమైన రాజకీయాలేకుండా దేశాన్ని బలపరుచుకోవలసిన అవసరంవున్నట్టు పరిషత్ గుర్తించారు అందుచేత తమఆందోళనను విరమించుకుని మేము అడ్మిన్లాతో సంపూర్ణమైన సహకారంచేయటానికి నిర్ణయించారు

ఆసియాదేశాలలో అమెరికావారి పత్రికా నిర్వహణ

జనానుకు

ఈ మిఠాయిలు యిష్టము—కారణము అవి చాలా రుచికరమైనవి.



మేనేజింగ్ డైరెక్టరుకూ

ఈ మిఠాయిలు యిష్టము—కారణము అవి చాలా స్వచ్ఛమైనవి, హితమైనవి

ప్రతివారికి ప్యారీ మిఠాయిలు యిష్టము

Parry's ప్యారీస్

స్వచ్ఛమగు వస్తువులతో తయారు

ప్యారీ & కం లి, మద్రాసు శ్రేష్ఠమగు మిఠాయిలను తయారు చేయువారు



కమ్మని రుచులు

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇగిలబుబు, దగ్గు, ప్రాంతీయలలోను మదిరినగ, రొమ్ము పడిశము, న్యూమోనియా, కిక్కుకాయిదగ్గు, పుబ్బసము లితరత్వాసకోశపైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స

బెంగాల్ కెమికల్ కలకత్తా బొంబాయి

ఏజంట్లు ఎన్ దేశాయ్ గౌండర్ అండ్ కో, 41, బంపురోడ్, మద్రాసు

10 సంవత్సరములలో ఉత్పత్తి మూడురెట్లు అధికమయినను, ఇంకా చాలా తక్కువగా సప్లై చేయబడుచున్నవి.

EVEREST BIGSIX OR CROWN IT ASBESTOS CEMENT CORRUGATED SHEETS

ఆస్‌బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా

9-9-49 శుక్రవారం నుండి మదరాసు సాగర్‌లో

గొప్ప ప్రారంభము

చిరకాలం నుండి నిరీక్షిస్తున్న మీ కోసం వారి సంస్థ చిత్ర

బాజార్

నటించినది యాకూబ్, కక్కూ, గోపి, నిగార్ (మొదలగు)

నేటి నుండి 3 ఆటలు మ 3-15, సా 6-15 రా 9-30 గంటలకు

రు 2-8, రు 1-14 తరగతుల టిక్కెట్లు ముందుగా కొనుక్కొనవచ్చు

హాయిదనము పొందుటకు, ఉజ్వలమైన చర్మ ఆరోగ్యమును కలిగి యుండుటకు

మలబార్ లిండా

శ్రేష్ఠమైనది

అందులో విశుద్ధమైన క్రొత్త వేపనూనె కలిసియున్నది

FAS 461

VEGETABLE SOAP WORKS, CALICUT.

PROPRIETORS: SAIT N.P.& Co., LTD. CALICUT-BOMBAY-2. MADRAS-1

శుక్రశక్తి

(గవర్నమెంటు రిజిష్టర్డు)

ధాతుపుష్టి లోపము, ఐహిక్షు ప్రసంగము పుంస్త్వహీనత, పొగొట్టి యౌవనశక్తి బలము, ధాతుపుష్టి వృద్ధిపరచును. పెద్దది రు. 6/-లు. చిన్నది రు. 4/-లు వి. పి. రు. 0-14-0 లు,

అగ్నిరాజ్

ఆమ్లాధిక్యత, అజీర్తి, వాయువు, కీళ్ల నొప్పులు తదితర కడుపు నొప్పులు అన్నిటిని పోగొట్టును. ఖరీదు రు. 3/- పి. పి. 14 అణాలు

లాభకరమైన వ్యాపార షరతులు. జాబులు యింగ్లీషులో స్పష్టంగా వ్రాయండి.

DACCA OUSHADHALAY LTD. [A.M.]
56C, Beadon St, Calcutta.

ఘనసారచందిని

ఎరుపు. తెలుపు. పసిమి, చురుకుగల స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా రు 2-4/ అనుపానమునకు చందిని అత్తరు సీసా రు. 1 - పోస్టేజి ప్రత్యేకం. వి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. బ్రాంచి: 7, సీనుమొదలియారి, మద్రాసు.

AT HALF PRICE!

Special Independence Sacrifice

3 YEARS GUARANTEE For each Time-piece and Wrist Watch for Accuracy and Durability

ALARM TIME-PIECE-
4" dial - ..... Rs. ~~24/-~~ Rs. 13/8
5" dial (Repeater Alarm) Rs. ~~36/-~~ Rs. 18/-

WRIST WATCH 13 SIZE

Nickel Case	Rs ~~36/-~~	Rs 12/8
Golden Case	Rs. ~~32/-~~	Rs. 16/-
Centre Snd	Rs. ~~34/-~~	Rs 18/8
Golden Case	Rs. ~~44/-~~	Rs 22/-

Postage Extra

YOUNG INDIA WATCH CO.
Post Box 6744, Calcutta 7

ఇంకా 15 ఏళ్లపాటు అధికాహార ఉద్యమం

పరిషత్‌పార్టీసభలోకమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: భారత ప్రభుత్వం ఆహార కమిషనరు ఆర్. కె. పాటిల్ ఈ వేళ కాంగ్రెసు అంతర్ పార్టీలో ప్రసంగిస్తూ రాష్ట్రాలలో ఇప్పుడు తీవ్రమైన ధాన్యసేకరణ చేస్తున్నట్టు కనబడలేదని అన్నారు. ఇంకా ఆయన ధాన్యసేకరణ విధానం మీదనే ఆహారవిధానం అంతా ఆధారపడివున్నదనిఅన్నారు. పాటిల్ ఉపన్యాససమయం కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావ్ దేవ్ అగ్రాసనాధిపత్యం వహించారు. కాంగ్రెసు పక్ష కార్యదర్శి ఇచ్చిన ఆర్. కె. పాటిల్ ఉపన్యాస సంగ్రహం ఇది.

ఆర్. కె. పాటిల్ ఇలాగ చెప్పారు. "మనకు వ్యవసాయప్రచారకులు కావాలి. వీరు ప్రతీ పల్లెకు వెళ్లి ప్రజలకు ప్రభుత్వం తలపెట్టిన ఆహార విధానం తెలియజెయ్యాలి. ప్రభుత్వం చేసే ధాన్యసేకరణకు చేదోడు వాదోడుగా ఉండాలి. అలాగ చేసిన పక్షంలో 1951 సంవత్సరం అంతం అయ్యేసరికి మన దేశానికి ఉన్న ఆహారం కొంతే పూర్తిగా తగ్గిపోతుంది. మన ఆహార సమస్య రెండు విధాలుగా ఉన్నది. ఆ ధాన్యసేకరణం మొదటి సమస్య ఆహార ధాన్యాలు అందరికి తగినట్లుగా పంచడం రెండవ సమస్య. అయితే రెండవ సమస్యమీదనే అందరిదృష్టీ కేంద్రకృతమైఉంది. మొదటి సమస్య అత్యంత ముఖ్యమైనదన్న సంగతి అంతగా గుర్తించడంలేదు. అసలు మొదటి సమస్య వల్లనే రెండవ సమస్య బయటదేరుతున్నది."

తరువాత ఆర్. కె. పాటిల్ భారత ప్రభుత్వం ఆచరణలోపెట్టిన విధానాలన్నీ విపులంగా వివరించారు. నూనెలు తవ్వడము, కొత్త భూములు సాగులోకి తీసుకురావడము మొదలైన విషయాలలో భారతప్రభుత్వం చేసిన పని వివరించి ఆయన ఇంకా ఇలాగ అన్నారు: "తూర్పు పంజాబులోను, యు. పి. లోను బీహారులోను దరిదరిగా మూడువేల నూతులు తవ్వవలసి ఉన్నది. వీటివల్ల 760 లక్షల టన్నుల ఆహారం ఎక్కువగా పండించడానికి వీలవుతుంది. మంచి విత్తనాలు, ఎరువులు, నీటి సదుపాయముకూడా ఎక్కువ పంట పండించడానికి సహాయపడతాయి. మనం 15 ఏళ్ళదాకా ఆహారాభివృద్ధి ప్రణాళిక అమలుపరచవలసి ఉంటుంది. ఆహారం కొరత తగ్గించాలంటే మరి వేరు మార్గం ఏమీ లేదు."

తరవాత ఆర్. కె. పాటిల్ ధాన్యాభివృద్ధి ప్రణాళికలు రెండు విధాలుగా చేశామనీ, ఒకదానివల్ల ప్రభుత్వము, రెండవ దానివల్ల ప్రజలు ఆహారాభివృద్ధికి తోడ్పడగలరనీ చెప్పారు.

తరవాత పాటిల్ రేషనింగుజాగ్రత్తగా అమలులో పెట్టాలనీ లేకపోతే భారత ప్రభుత్వానికి పైదేశాలనుంచి ఆహార ధాన్యాలు దిగుమతిచేసుకోవలిసిన ఆవశ్యకత అలాగే ఉండిపోతుందనీ అన్నారు.

రిజర్వుబ్యాంకుబిల్లుల విడుదల

బొంబాయి, సెప్టెంబరు 6: ఈ వేళ రిజర్వు బ్యాంకువారు, మూడుమాసముల వాయిదాతో 5కోట్ల రూపాయల ప్రభుత్వ బిల్లులను విడదలచేశారు. ఇందు మింజుమలె ప్రజలనుంచి 6కోట్ల 50వేల రూపాయిలకు టెండర్లు వచ్చినై. వీటిలో నూటికి 99-14-1 రూపాయలచొప్పున 5కోట్లకు మాత్రమే టెండర్లు అంగీకరించుతున్నారు అంటే సగటున 0-8-0వడ్డీ యిస్తారు.

సెప్టెంబర్ 13వతేదీ మరో 5కోట్ల రూపాయిలకు బిల్లులు విడుదలచేసారు.

మొన్న సెప్టెంబర్ 2వ తేదీతో అంతకు పైనవారంలో 5,11,75,000 రూపాయల విలువగలబిల్లులు అమ్మకంచేశారు.

రిజర్వుబ్యాంకు వెండికడ్డీల విడుదల

బొంబాయి, సెప్టెంబర్ 6: రిజర్వు బ్యాంకువారు, వైజాంప్రభుత్వం తాలూకు వెండిని అమ్మకం జరుపుతున్నారు. ఈ వేళ రు 158-8-0 రూపాయల 240 కడ్డీలను అమ్మకంచేశారు. అంతకు తక్కువరేటుకువచ్చిన టెండర్లు నిరాకరించారు. రేపు మరో 400కడ్డీలు విడుదల చేస్తున్నారు.

జూలై 5 వ తేదీకుంచి రిజర్వు బ్యాంకు వైజాంప్రభుత్వం వెండినిఅమ్ముతున్నారు. ఇంతవరకూ 6,145 కడ్డీలు అమ్మకం చేశారు. గరిష్ట కనిష్ఠ ధరలు రు 174-8-0 నుంచి రు 158-8-0 వరకూ వున్నాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటు

చెన్నపట్నం, సెప్టెంబర్ 7: ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సిండికేటుకు జయపురం మహారాజాగారు ఇద్దరు సిండికేటు మెంబర్లను నామినేటుచేయుటకు ప్రభుత్వము వారు అంగీకరించిరి.

ఢిల్లీలో పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ రాజీసంప్రతింపులు భగ్నమైనట్లే

కార్యవర్గ పునఃపరిశీలనకు వదలివేసిన సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: కాంగ్రెసు కార్యకర్తలకు, పడమటి బెంగాల్‌లోని పోటీకాంగ్రెసు పక్షాలకు మధ్యన మూడు రోజులనించి నడుస్తూన్న రాజీసంప్రతింపులు భగ్నమైపోయినట్లు అధికారరీత్యా తెలిసింది.

కాంగ్రెసు కార్యదర్శి ఇస్తామన్న పడమటి బెంగాల్ కార్యవర్గానికి బదులుగా 25 సభ్యులతో ఒక తాత్కాలిక కార్యవర్గం ఏర్పరచవలసిందని సూచించారు.

ఈ సూచన సమన్వయంలో పడమటి బెంగాల్‌లోని పోటీకాంగ్రెసు పక్షాల మధ్య బయలుదేరిన తగాదా ఏమీ పరిష్కారం కాలేదు.

పోటీ కాంగ్రెసు పక్షాల ప్రతినిధులు ఈ వేళ ఉదయం కలుసుకుని అందరికీ అంగీకారమైన తాత్కాలిక కార్యవర్గం నిర్మించడానికి ప్రయత్నించారు. అయితే కాంగ్రెసు కార్యదర్శిచేసిన సూచనకు అర్థం చెప్పడంలో తీవ్రమైన అభిప్రాయభేదాలు వచ్చి, సంప్రతింపులు విఫలమైపోయాయి.

ఆతరవాత ఉభయపక్షాలవారు ఏ. ఐ. సి. సి. భవనంలో 11 గంటలకు కాంగ్రెసు కార్యదర్శులయిన కళా వెంకటరావుగారినీ, శంకరరావ్ దేవ్ గారినీ కలుసుకున్నారు. ఆతరవాత 4-30 కు కూడా మళ్లీ ఒకసారి కలుసుకున్నారు. కాని ఏమీ ఫలితం కలగలేదు.

పడమటి బెంగాలులోని రాష్ట్రకాంగ్రెసుకార్యవర్గ సభ్యులకు బదులుగా అఖిల భారత కాంగ్రెసుసంఘ సభ్యులు వ్యవహరించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానించింది. పడమటి బెంగాల్ కాంగ్రెసు సేవకుల పక్షం పైతీర్మానంవెంటనే అమలుపరచాలని పట్టుపట్టింది.

పడమటి బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గాన్ని తన గుప్పిట్లో ఉంచుకున్న పక్షం కొత్త కార్యవర్గానికి కొన్ని పేరులు సూచించింది. అయితే పడమటి బెంగాల్ కాంగ్రెసు సేవకుల పక్షం తానీ మధ్య ఏర్పరిచిన 'కార్యాచరణ సంఘం'తో సంప్రతించనిదే పేరులు సూచించడానికి వీలులేదని చెప్పివేసింది.

ఈ నెల మధ్యలో కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశం కాబోతున్నది. పడమటి బెంగాల్ సమస్యలన్నీ పూర్తిగా వర్కింగుకమిటీ పరిశీలనకే వదిలి వేసినట్టు తెలుస్తున్నది.

నిరుద్యోగ సమస్య:

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: పండిత నెహ్రూ సెప్టెంబరు 21న తేదీని జరిగే 4వ జాతీయోద్యోగ సంఘపు సంవత్సరోత్సవానికి అధ్యక్షత వహిస్తారని తెలుస్తున్నది.

ఉద్యోగపునరావాస శాఖల డైరక్టర్ జనరల్ అంచనాల ప్రకారం నేటికి నిరుద్యోగ సమస్య వృద్ధిపొందుచూన్నట్లు తెలుస్తున్నది.

డైరక్టర్ జనరల్ నేడొక ప్రకటన చేశారు. ఆ ప్రకటన ప్రకారం జూలై నెలలో క్రిందటి నెల కంటె 5663 మంది నిరుద్యోగులు ఎక్కువ. అయినట్లు తెలుస్తున్నది. కిందటి నెలలో ఉద్యోగాలలో ప్రవేశించిన వారి సంఖ్యకంటె ఈ నెలలో ఉద్యోగాలలో ప్రవేశించిన వారి సంఖ్య తక్కువ. జూన్‌లో 24160 మంది ఉద్యోగాలలో ప్రవేశించారు; కాని జూలై నెలలో 1920 మాత్రమే ఉద్యోగాలలో ప్రవేశించగలిగారు. ప్రవేశించడానికి తగిన ఉద్యోగాలు లేకపోవడమే నిరుద్యోగం పెరగడానికి కారణమని తెలుస్తున్నది

ప్రభుత్వప్రకటన ప్రకారం 11645 మంది జీతాలు చాలకపోవడం మొదలైన కారణాలవల్ల ఇచ్చినఉద్యోగాలు అక్కర్లేదన్నారు. 5979 మంది ఉద్యోగార్థం అధికారులను చూడవలసిఉన్నది. కాని వారెవరూ అధికారులను చూడడానికి రాలేదు.

గతమాసం చివరికి 583 ప్రదేశాలలో 18752 మంది సాంకేతికవిద్యలు, వృత్తి విద్యలు అభ్యసిస్తున్నారు. పై వారిలో 351 యంత్రాలయాలలో ప్రత్యేక శిక్షణ పొందుతూన్న 2439 మందికూడా కలిసే ఉన్నారు.

శిక్షకులను తయారుచేసే విద్యాలయాల్లో 114 మందికి ప్రత్యేకశిక్షణ ఇస్తున్నారు. వృత్తి సాంకేతికవిద్యలు కలిసిన విద్యాలయాలలో 190 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు.

అయినా భారతదేశం అంతటిలోను ట్రాక్టర్ డ్రైవర్లు, వైద్యులు, లాయర్లు, ఇంజనీర్లు మొదలయినవారు చాలక పోవడం సమస్య ఇంకా అలాగేఉన్నది.

డాక్టర్ కురేషి అసత్యారోపణలు

భారతదేశం ముస్లింలను తరిమివేయు ప్రయత్నిస్తున్నదట

కరాచీ, సెప్టెంబరు 7: పాకిస్థాన్ దేశీయశాఖ సహాయ మంత్రి డా॥ ఇస్థియక్ హుస్సేన్ కురేషి, ఈ వేళ ప్రసంగిస్తూ భారతదేశం ఇండియాలోని ముస్లిముల ప్రస్తావని తెచ్చారు. కాందిశీకుల అస్తిచట్టము చాలా దారుణంగా ఉన్నదనిఅన్నారు.

"రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై ఆంక్ష రద్దుచెయ్యడం కూడా ఆస్తులు విడచిన భారత మహమ్మదీయులను గుంపులు గుంపులుగా పాకిస్థాన్‌లోకి తరిమివెయ్యడానికి ఉద్దేశించినదే" అని డాక్టరు కురేషి తీవ్రంగా విమర్శించారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ డాక్టరుకురేషి ఇలాగ అన్నారు." కాందిశీకుల ఆస్తివిషయాలు భారతదేశం ప్రవర్తించినంత కఠినంగా పాకిస్థాన్ ప్రవర్తించలేదని కొంత తీవ్ర విమర్శన బయలుదేరింది. అయితే పాకిస్థాన్ న్యాయానికి కట్టుబడే దేశం. అందుచేత భారత దేశంలాగ పాకిస్థాన్ ఎప్పుడూ పైచ్చానికి దిగదు. అందుచేత పక్కనేఉన్న భారత దేశం అవలంబించిన దారుణ పద్ధతులు పాకిస్థాన్ ఎప్పుడూ అవలంబించదు."

ఆపైన డాక్టరు కురేషి, ఇంకా ఇలాగ చెప్పారు.

"భారత ప్రభుత్వం కాందిశీకుల మహమ్మదీయుల ఆస్తి విషయంలో ప్రకటించిన శాసనంతో మహమ్మదీయులను హింసించడం మొదలు పెట్టింది. రాష్ట్రీయ స్వయం సేవక సంఘంపై ఆంక్ష తొలగించడం కూడా దీనికి తోడయింది. ఈ రెండు కలిసి భారతదేశంలో మిగిలిన మహమ్మదీయ సంస్కృతి, చిహ్నాలను పూర్తిగా తుడిచిపెట్టి వేస్తాయి. ఇలాగ చెయ్యడం వల్ల మహమ్మదీయులలో భారతి ప్రభుత్వం మీద ఎప్పటికీ నమ్మకం కలగదు. ఈ విధంగా మహమ్మదీయుల ఆస్తి స్వాధీనం చేసుకోవడంతో భారత దేశం బాగాపైచ్చానికి దిగి పోయింది.

డాక్టరు కురేషి భారతదేశం చాకచక్యంతో ప్రచారంసాగించి అసలుఉన్న విషయాలు మరుగుపరచాలని చూస్తూన్నదనీ, పరిస్థితులు ఇలాగేఉంటే పాకిస్థాన్ ప్రపంచానికి అసలు యథార్థ విషయాలు వెల్లడించవలసిన అగత్యం ఏర్పడుతుందనీ అన్నారు.

కాకద్వీపం ప్రాంతంలో కమ్యూనిస్టుల దుశ్చర్యలు

కలకత్తా, సెప్టెంబరు 6: ఆదివారం రాత్రి 24 పరగణాల జిల్లాలలోని కాకద్వీపం పోలీసుస్టేషను ప్రాంతంలోఉన్న ఒక పల్లెటూరులో కమ్యూనిస్టు మూకలపై పోలీసులు తుపాకులు కాల్చారు. ఈ కాల్పులవల్ల ఒక వ్యక్తి మరణించాడు. కాకద్వీప ప్రాంతంలోని రాధానగరంలో ఒక వ్యక్తి మరణించాడు. దానితో ఆ ప్రాంతంలోని కమ్యూనిస్టులు తాకలిసి నాయుధ రక్షకభటదళంమీద విరుచుకుపడ్డారు.

ఈఘర్షణ కారణంగా ఇక్కడ అనేక మందిని సర్బంధించడం జరిగింది. కాకద్వీపప్రాంతం ఈ మధ్యన కమ్యూనిస్టు మూకల ఘాతుక చర్యలకు ఉనికిపట్టుగా మారింది. ఇంతకుపూర్వంకూడా కమ్యూనిస్టులతో వచ్చిన ఘర్షణలవల్ల పోలీసులు రెండుసార్లు తుపాకులు కాల్చవలసి వచ్చింది.

డా॥ రాధాకృష్ణన్

మాస్కో, సెప్టెంబర్ 6: మాస్కోలో భారత రాయబారి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు సోవియట్ విదేశాంగమంత్రి విషిన్‌స్కీని చేపా ఎల్లుండో, విదేశాంగ కార్యాలయంలో కలుసుకోవచ్చునని తెలుస్తున్నది.

కొత్త రాయబార కార్యాలయం ఆయనకు ఎంతో వసతిగా ఉన్నది. అయితే ఐక్యరాజ్యసమితి విద్యాసాంస్కృతిక సంఘ సమావేశానికి వల్లవచ్చే వరకూ ఈయన స్థిరపడినట్లే చెప్పవలెను. పారిసికి ఈయన 12 వ తేదీన బయలుదేరుతున్నాడు. కనుక అంతకుముందే ఈయన సోవియట్ ప్రభుత్వానికి తన సన్నదులను ప్రదర్శించవచ్చును.

భారత ప్రభుత్వ వ్యయం తగ్గింపు

త్వరలోనే అమలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: ఈ నెలాఖరులోగా దేశార్థిక పరిస్థితిపై భారత ప్రభుత్వం తయారుచేసిన నివేదిక ప్రచురింపబడగలదని తెలుస్తున్నది. లేకపోతే అధ్యక్షపతుం పండితె నెహ్రూ అమెరికా వెళ్లడానికి పూర్వమైనా ఇది ప్రకటింపబడగలదట.

బడ్జెటు విషయము, బడ్జెటులో రాబోయేలోటు తగ్గిండానికి, మార్గాలు, ఆహార పదార్థాలు మొదలయిన అత్యవసర వస్తువుల ధరలతగ్గింపు ఈ నివేదికలో ఉంటాయని తెలుస్తున్నది.

ఆహారపదార్థాల ఉత్పత్తికిగాని, దైనందిన జీవితానికిగాని కావలిసిన అత్యవసర వస్తువుల ఖరీదులు 10 వ వంతు తగ్గించబడవచ్చునని తెలుస్తున్నది.

ఆహారపదార్థాలు, పంచదార, సిమెంటు, ఇనుము, ఉక్కు, కిరసనాయిలు, అత్యవసర వస్తువులలో దేరతాయి.

బడ్జెటులోని లోటు తగ్గించడానికి ప్రాజెక్టుల నిర్మాణం తప్ప, మిగిలినవన్నీ నిలిపివేస్తారు.

ఈ ప్రాజెక్టులలో నేటినే ఆహార పదార్థాలు ఉత్పత్తిచేసేవి, వాటి ఉత్పత్తికి సహాయపడేవి మాత్రమేప్రారంభిస్తారు విదేశమారకాలకు సంబంధించిన ఖర్చుల తగ్గింపుకూడా జరుగుతుంది. అందు డాలరు మారకానికి సంబంధించిన ఖర్చులు ముఖ్యంగా తగ్గించివేస్తారు.

తరువాత జీతాలలోను వాటికి సంబంధించినఅనుబంధ విషయాలలోను, ప్రయాణాలఖర్చులలోనుకూడాతగ్గింపుఉంటుంది. జీతాలలో నూటికి అయిదువంతు, మిగిలిన వాటిలో నూటికి పదోవంతు తగ్గింపు ఉంటుంది. ఆపైన నిర్బంధంగా ధనం కూడబెట్టే ప్రణాళికలుకూడా ఉంటాయి.

ఇంకా కంపెనీ నిబంధనలలో పెట్టుబడుదారులకు ఆకర్షించేటట్లు కొన్ని మార్పులుకూడా చేస్తారు. ఆ పన్నుల విచారణసంఘం చేసేసరి త్వరగా ముగించేటట్లుకూడా ఏర్పాటు చేస్తున్నారు.

కాందిశీకుల సహాయార్థం సౌరాష్ట్రానికి మరో 35 లక్షల మంజూరు

రాజకోట, సెప్టెంబర్ 6: కాందిశీకుల సహాయార్థం సౌరాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో 35 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఇందు మింజుమలె సౌరాష్ట్రానికి ఇప్పటికి 75 లక్షల వరకూ కేంద్రంనుంచి వుట్టింది. కాందిశీక పునరావాస కార్యక్రమం క్రింద నూటికి 20 వంతులు కనీసంగా ఖర్చు తగ్గించుటలో వలసిందిగా కేంద్ర ప్రభుత్వం సౌరాష్ట్రానికి ఉత్తరువు చేసింది.

అమ్మకము

ఆర్. ఎం. కే. వెట్రివెల్ నాయర్ అండ్ సన్స్ యిన్‌సాల్వెన్సీ విషయములో, 15-9-49 సా. 5 గంటలకు ముర్రే అండ్ కంపెనీవారిచే, సూచన 2 కాపీల, 8 గ్రౌండ్లుగల మద్రాసు, నెం. 335 తిరువల్లయూర్ హైరోడు, బంగళాయున్న స్థలమును పదరు ఆవరణలో వేలము వేయబడును. కేటలాగు తనిఖీకి మద్రాసు జి. టి. నెం. 5, తంబుచెట్టి వీధియందలి, సేలము దారులకు వ్రాయవలెను.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

రేణిగుంట యేర్పేడు మధ్య: 178/6 మైలువద్ద నెం. 197 రు బ్రిడ్జికి వైడ్ బాంక్సు నిర్మించుటకు టెండర్లను కోరుచు, యీ పత్రికలో యీనెల 4, 6 తేదీలలో ప్రచురింపబడిన టెండరు నోటీసు యిందు మూలకముగా రద్దు చేయడమయినది.

జామాఆయిల్

అన్ని విధములైన నొప్పులకు అద్భుత నివారిణి

అనేకములైన నకలు తైలములు మార్కెటులోనికి వచ్చియున్న కారణమున మా తైలమునకు యిప్పుడు పేరుతో సహ తయారు చేయబడిన ప్రత్యేక సీసాలను ఉపయోగిస్తున్నాము.

అసలైన జామాతైలమున్న సీసాలమీద "జామాతైలము" అను పేరు అక్షరములలో ఎంబోస్' చేయబడ్డది.

మీ మందుల షాపులలో నుంచి ఒకసీసా తీసికొనండి.

అమర్‌చంద్ శోభాచంద్

కెమిస్టులు, డ్రగ్గిస్టులు, 95 నైనియప్పనాయకన్ వీధి, మదరాసు 3.



యీ కాలపు ఇంజనులను అరుగుదల లేకుండా కాపాడుట ముఖ్యము

యీ కాలపు ఇంజనును మోబిలాయిల్ అన్ని విధముల కాపాడగలదు

అందుచేతనే ఎక్కువమంది మోటారుకారుదార్లు మోబిలాయిల్‌ను వాడుచున్నారు

Mobilgas

స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెని (కంపెనిమెంబర్ల జవాబుదారి పరిమితమైనది)

బొంబాయి, కలకత్తా, కొలంబో, న్యూఢిల్లి, కరాచి, మద్రాసు, రంగూను.



పిల్లల చేతులు మలినమగును...

మరియు మలినము ఎక్కడున్నదో అక్కడ క్రిములుండి అపాయమున్నది!

తలచు లైఫ్‌బాయ్‌తో మీరు కడుగుకొనండి!

లైఫ్‌బాయ్ సబ్బు

మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును

L 111-193 IL

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika, Press
No 7, Thambu Chetty St., G. T. Madras